నీలగిరి - నిత్యపద్యం
సూక్తి పద్యం

అపజయములు కలుగ యవనిలోనెపుడును
తప్పటడుగులనుచు తలచవలదు
అనుభవములె మనకు నగును గుణపాఠంబు
భవితలోన నవియె బనికివచ్చు

మీ
విజయప్రసాద్ నలుమాసు
కవి,తెలుగు బోధకులు

# నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**
తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.

సంచిక : 104 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శనివారం | 12-7-2025 | పేజీలు -8 | వెల: రూ. 5.00



## ఛత్తీస్‌గఢ్‌లో లొంగిపోయిన 22 మంది మావోయిస్టులు

- 14 మంది పురుషులు, 8 మంది మహిళలు
- వీరిలో కుతుల్ ఏరియా కమిటీ కమాండర్ సుఖ్‌లాల్ కూడా
- లొంగిపోయిన 22 మంది మావోయిస్టులపై మొత్తం రూ.37 లక్షల రివార్డు

**బస్తర్- జూలై 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బస్తర్ జిల్లాలో 22 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో 14 మంది పురుషులు, 8 మంది మహిళలు ఉన్నారు. బస్తర్ డివిజన్‌లో భద్రతా దళాల నిరంతర ఒత్తిడి, రాష్ట్ర ప్రభుత్వ పునరావాస విధానంవల్ల ప్రభావితమై పెద్ద సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా నారాయణపూర్ జిల్లా అబూజ్‌మడ్ -మిగతా 2 లో



## ఇంజనీరింగ్ ఫీజు పెంపునకు హైకోర్టు నో

- ఆరువారాల్లో ఫీజులు నిర్ణయించాలని ప్రభుత్వానికి ఆదేశం
- సర్కార్ తీసుకునే నిర్ణయం ఆధారంగానే ఫీజులు
- ప్రైవేట్ కళాశాలలకు బిగ్ షాక్ ఇచ్చిన తెలంగాణ హైకోర్టు

**హైదరాబాద్- జూలై 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలకు తెలంగాణ హైకోర్టు లో బిగ్ షాక్ తగిలింది. ఫీజులు పెంచాలన్న ప్రైవేట్ కాలేజీల అభ్యర్థనను తిరస్కరిస్తూ మధ్యంతర ఉత్తర్వులను విడుదల చేసింది. ఆరు వారాలలోపు ఇంజినీరింగ్ ఫీజుల ను నిర్ణయించాలని ఫీజుల నియంత్రణ కమిటీకి ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు ఇచ్చింది. రాష్ట్ర సర్కార్ తీసుకునే -మిగతా 2 లో





## బీసి రిజర్వేషన్లతో నీకేం సంబంధం

- నువెందుకు రంగులు పూసుకుంటున్నావు
- కవిత ప్రకటనలపై పిసిసి చీఫ్ ఎద్దేవా

**హైదరాబాద్,- జూలై 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఈ నిర్ణయం వెనక ఖర్గే, రాహుల్‌గాంధీ ఆశయం ఉందని చెప్పారు. సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని మరోసారి నిరూపితమైందని చెప్పారు. బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేస్తోందని వివరించారు. అయితే -మిగతా 2 లో



## హిందుత్వ రక్షణకే బీజేపీలో చేరా

- పదవి ఆశించి రాజీనామా చేయలేదు
- చివరి శ్వాస వరకు హిందుత్వ కోసం పోరాడుతా
- ఎక్స్ వేదికగా రాజాసింగ్ స్పష్టీకరణ

**హైదరాబాద్, జూలై 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా ఆమోదంపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా రాజాసింగ్ స్పందించారు. హిందుత్వాన్ని రక్షించాలనే లక్ష్యంతో బీజేపీలో చేరానని.. ఏ పదవి, అధికారం ఆశించి రాజీనామా నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. చివరి శ్వాస వరకు హిందూ సమాజ హక్కుల కోసం తన గళం వినిపిస్తూనే ఉంటానని రాజాసింగ్ ట్వీట్ చేశారు. సరిగ్గా 11 సంవత్సరాల క్రితం నేను భారతీయ జనతా పార్టీలో చేరాను. -మిగతా 2 లో

## రామచందర్ రావుకు బీజేపీ అధ్యక్ష పదవా

### అభ్యంతరం వ్యక్తం చేసిన డిప్యూటీ సిఎం భట్టి



- హెచ్‌సీయూ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్యకు ఆయనే బాధ్యుడు
- మరణానికి కారణమైన దత్తాత్రేయ, సుశీల్ కుమార్ కు ఉన్నత పదవులా
- దళిత, ఆదివాసీ వ్యతిరేకులకు బీజేపీ వ్యతిరేకం
- రోహిత్ మరణంపై కొనసాగుతున్న విచారణ

**హైదరాబాద్- జూలై 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఢిల్లీలో ఆయన శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. హెచ్‌సీయూ పీహెచ్‌డీ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్య కు కారణమైన రామచందర్ రావును తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. ఆయనకు ఆ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్టానం పునరాలోచన చేయాలన్నారు. రోహిత్ వేముల మరణానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా పదవులు ఇస్తున్న బీజేపీ.. దేశ ప్రజలకు క్షమాపణలు-మిగతా 2 లో



## ఢిల్లీలో వరుసగా రెండో రోజు భూకంపం

### రిక్టర్ స్కేలుపై 4.1గా నమోదైనట్లు- అధికారులు అంచనా

**న్యూఢిల్లీ,**
ఢిల్లీలో మరోసారి భూకంపం వచ్చింది.శుక్రవారం ఢిల్లీ ఎన్ సీఆర్ లో భూప్రకంపనలు సంభవించాయి. దీంతో జనం ఇండ్లలోంచి బయటికి పరుగులు పెట్టారు. భూకంప హర్యానాలోని ఝుజ్జర్ కేంద్రంగా 10 కిలోమీటర్ల లోతులో సంభవించిందని నేషనల్ సెంటర్ ఆఫ్ సిస్మోలజీ తెలిపింది. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని అధికారులు తెలిపారు.ఈ వారంలో ఈ ప్రాంతాన్ని తాకిన రెండవ భూకంపం ఇది. గురువారం కూడా దేశ రాజధాని ఢిల్లీలో భూకంపం జనానాలను భయబ్రాంతులకు గురి -మిగతా 2 లో



## టీటీడీలో అన్యమత ఉద్యోగులను తొలగించాలి

### కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్

**తిరుమల**
టీటీడీలో 1000 మందికి పైగా అన్యమతస్థులు పని చేస్తున్నారని వారిని వెంటనే తొలగించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీనివాసుడిని కేంద్రమంత్రి బండి సంజయ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రికి ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం కేంద్రమంత్రి బండి సంజయ్ ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. -మిగతా 2 లో

## సత్ఫలితాలు ఇచ్చిన బడిబాట

### ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ హర్షం



**హైదరాబాద్, జూలై 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన బడిబాట కార్యక్రమం సత్ఫలితాన్ని ఇచ్చింది. ఎందరో పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్‌లో చేరారు. వివిధ తరగతుల్లో మొత్తం 3.68 లక్షల మంది విద్యార్థులు సర్కారు బడుల్లో చేరారు. ఈ విషయంపై సిఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 'మన తెలంగాణ'తో -మిగతా 2 లో

## క్యాబినేట్ ఆమోదంతోనే కాళేశ్వరం

- జస్టిస్ పి సి ఘోష్ కు డాక్యుమెంట్లు అందజేసిన హరీశ్ రావు
- బేసిక్స్ తెలియని ఉత్తమ్, బేసిన్స్ తెలియని రేవంత్
- ప్రాజెక్ట్ లపై రేవంత్, ఉత్తమ్ చెప్పేవన్నీ అబద్దాలే

**హైదరాబాద్ జూలై 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కాళేశ్వరం ప్రాజెక్టు పనులు పూర్తిగా క్యాబినెట్ ఆమోదంతోనే జరిగాయని స్పష్టం చేశారు నీటిపారుదల శాఖ మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్య హరీశ్ రావు .. మేడిగడ్డ పనులకు క్యాబినెట్ ఆరు సార్లు ఆమోదం తెలిపిందని,. అలాగే శాసనసభలో కూడా మూడుసార్లు ఆమోదం పొందిందని చెప్పారు.. -మిగతా 2 లో



# బీసీ రిజర్వేషన్లతో నీకేం సంబంధం

(మొదటి తరువాయి)

బీసీ రిజర్వేషన్లకు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవితకు ఏం సంబంధం అని ప్రశ్నించారు. మేం చేసిన దానికి ఆమె క్రెడిట్ తీసుకోవడమేంటని, కవితను చూసి జనాలు నవ్వుకుంటున్నారని అన్నారు. ఆమె ఉద్యమిస్తే మేం ఆర్డినెన్స్ తెచ్చామా అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పదేళ్లు ఏం వెలగబెట్టారని ఆమె బీసీ పాట పాడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు రాహుల్ అజెండా, రేవంత్ నిబద్ధత అని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు కవితకు రాజకీయంగా ఎక్కడా చోటు లేకపోవడంతో డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీలకు కాంగ్రెస్ మేలు చేస్తే కవిత ఎందుకు రంగులు పులుముకుంటుందని ప్రశ్నించారు. కవితకు, భవితకు సంబంధం లేదని అన్నారు. రాహుల్ గాంధీ ఆదేశం మేరకు రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లను అమలు చేస్తున్నారని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను వంచించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ




రిజర్వేషన్లు తగ్గించిన ఘనత కేసీఆర్ దని అన్నార. కేసీఆర్ కూతురైన కవిత పండుగ చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీ నేతలు ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా ఇచ్చిన హామీని నిలబెట్టు- కుందని చెప్పారు. బీసీల విషయంలో చిత్తశుద్ధితో ముందుకు వెళ్తున్నట్టు- చెప్పారు.

## ఢిల్లీలో వరుసగా రెండోరోజూ భూకంపం



(మొదటి తరువాయి)

చేసింది. ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్, గురుగ్రామ్, భివానీ, ఝజ్జర్, బహదూర్‌గఢ్ సహా అనేక నగరాల్లో భూకంప ప్రకంపనలు సంభవించాయి. భూకంపం హర్యానాలోని ఝజ్జర్ కేంద్రంగా భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.1గా నమోదైనట్లు- అధికారులు అంచనా వేశారు.

## సత్ఫలితాలు ఇచ్చిన బడిబాట

(మొదటి తరువాయి)



పాటు- వివిధ పత్రికల్లో వచ్చిన కథనాలను జత చేసి ఆయన ఎక్స్ వేదికగా తన సంతోషాన్ని తెలియజేశారు. పదేళ్ల చీకట్లను పారదోలి... ప్రభుత్వ పాఠశాలల్లో అక్షర జ్యోతులు వెలుగుతున్నాయి. పేద బిడ్డల చదువుల గుడులు అక్షర మంత్రోశ్చారణలతో పవిత్రతను సంతరించుకున్నాయి. సర్కారు బడికి గత పాలకులు వేసిన తాళాలు బద్ధలవుతున్నాయ. పాఠశాలల్లో కనిపిస్తోన్న ఈ గుణాత్మక మార్పు తెలంగాణ భవిష్యత్ గమనానికి సంకేతం. ప్రజా ప్రభుత్వ సంకల్పానికి ఇది నిదర్శనం. ఈ అక్షర యజ్ఞంలో చేతులు కలిపిన ప్రతి ఒక్కరికి నా అభినందనలు' అంటూ సిఎం రేవంత్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## క్యాబినేట్ ఆమోదంతోనే కాళేశ్వరం

(మొదటి తరువాయి)

ఈ విషయాలకు సంబంధించి డాక్యుమెంట్లను పూర్తిగా కమిషన్‌కు అందజేశాం. కానీ, కమిషన్‌కు ఇచ్చిన ఆ డాక్యుమెంట్లను మాకు కాపీ ఇవ్వాలని సెక్రటరీని అడిగాను అని తెలిపారు. అలాగే, నేను సీఎస్, జీఏడీ సెక్రటరీ, ఇరిగేషన్ సెక్రటరీలకు లేఖ రాసాను. కానీ ముగ్గురి నుంచి సరైన సమాధానం రాలేదు. అసలు కమిషన్‌కు నిజమైన వివరాలు ఇస్తున్నారా..? లేదా..? అనే అనుమానం వస్తోందని హరీశ్ ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏర్పాటైన విచారణ కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ తో హరీశ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ లకు సంబంధించి వివిధ డాక్యుమెంట్లను ఘోష్ కు అందజేశారు..

## టీటీడీలో అన్యమత ఉద్యోగులను తొలగించాలి

(మొదటి తరువాయి)



టీటీడీలో పని చేస్తున్న అన్యమత ఉద్యోగులను తొలగించాలని అన్నారు. వారికి హిందూ సనాతన ధర్మంపై విశ్వాసం లేదన్నారు. టీటీడీ పాలకమండలి వెంటనే స్పందించి వారందరినీ తొలగించాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఓ ఉద్యోగిని తొలగించడంపై స్పందించిన కేంద్రమంత్రి.. ఒకరిని తొలగిస్తే సరిపోదని, ఇక్కడ పనిచేస్తున్న అన్యమత ఉద్యోగస్థులందరినీ గుర్తించి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అన్యమస్థులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ధూప దీప నైవేద్యాలకు నోచుకోని ఆలయాలతోపాటు- పురాతన ఆలయాలను టీటీడీ అభివృద్ధి చేయాలని సూచించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఇల్లెందు రామాలయం, కొండగట్టు ఆంజనేయ స్వామి, వేములవాడ ఆలయాల అభివృద్ధికి టీటీడీ సహకారం అందించాలని కేంద్రమంత్రి కోరారు. శ్రీవారి సేవలో నిజమైన భక్తి, నిబద్ధతతో పనిచేసే వారికే అవకాశం కల్పించాలంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు.

# మరింత ఉన్నతంగా తిరుమల శ్రీవారి సేవ

### గ్రూప్ సూపర్‌వైజర్లకు శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ టిటిడి ఇవో శ్యామలరావు వెల్లడి

**తిరుమల, జూలై 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)** సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు శ్రీవారి సేవను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని టిటిడి ఇవో శ్యామలరావు అన్నారు. శ్రీవారి సేవ స్వచ్ఛంద వ్యవస్థలో తీసుకురానున్న సంస్కరణలపై తితిదే ఈవో శ్యామలరావు సమీక్ష నిర్వహించారు. అదనపు ఈవో వెంకయ్య చౌదరితో కలిసి తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో అధికారులతో సమావేశమయ్యారు. త్వరలో ప్రారంభించనున్న ప్రొఫెషనల్, ఎన్ఆర్ఐ, గ్రూప్ సూపర్‌వైజర్ సేవల కార్యాచరణ పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు. ఐఐఎం అహ్మదాబాద్ బృందంతో గ్రూప్ సూపర్‌వైజర్లకు శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఈవో ఆదేశించారు. గ్రూప్ సూపర్‌వైజర్ల కోసం రూపొందించిన అప్లికేషన్‌ను ఐటీ- విభాగం అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఎన్ఆర్ఐ సేవ, ప్రొఫెషనల్ సేవలను కూడా త్వరితగతిన



ప్రారంభించాలని, ఎన్ఆర్ఐ సేవలను విస్తరించేందుకు ఏపీ ఎన్ఆర్‌టీ- సంస్థతో సంప్రదింపులు జరపాలని అధికారులను ఈవో ఆదేశించారు. మరోవైపు తిరుమలలో భద్రతా ప్రణాళికలపైనా ఈవో సమీక్ష నిర్వహించారు. భక్తుల భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఎల్అండ్‌టీ- సంస్థ ప్రతినిధులతో సమావేశమయ్యారు. భద్రతా వ్యవస్థను మరింత ఆధునికీకరించడంపై ఎల్అండ్‌టీ- ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. మరో 40 ఏళ్లకు సరిపడా ప్రణాళికలు రూపొందించాలని వారికి ఈవో సూచించారు.

## ఇంజనీరింగ్ కళాశాలలో ఫీజు పెంపునకు హైకోర్టు నో

(మొదటి తరువాయి)

తుది నిర్ణయంపైనే ఫీజుల పెంపు ఆధారపడి ఉంటుందని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలకు బిగ్ షాక్ తగిలినట్లు అయింది. ఇక, తెలంగాణ హైకోర్టు తీర్పుతో ప్రైవేట్ కళాశాలలు ఎదురు చూస్తున్న ఫీజుల పెంపు ఆశలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఇప్పటికే నిర్వహణ ఖర్చులు పెరిగాయని, నాణ్యమైన విద్యకు తగిన వనరులు కావాలంటూ ప్రైవేట్ కాలేజీలు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, హైకోర్టు మాత్రం చట్టపరమైన ప్రక్రియలో ముందుకెళ్లాలని క్లారిటీ ఇచ్చింది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో వేలాది మంది విద్యార్థులు ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల్లో చేరేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. అయితే, ఫీజుల పెంపుపై స్పష్టత రానంత వరకూ అడ్మిషన్ ప్రక్రియలో అస్థిరత ఏర్పడే అవకాశం ఉంది.

**ఫీజు పెంపుకు చైతన్య భారతికి హైకోర్టు అనుమతి. .**

2025-26 నుంచి 2027-28 వరకు బ్లాక్ పీరియడ్‌కు బీఈ/బీటెక్, ఎంటెక్, ఎంబీఏ/ఎంసీఏ కోర్సుల ఫీజును పెంచుకునేందుకు చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీబీఐటీ) చేసిన అభ్యర్థనను తెలంగాణ హైకోర్టు అనుమతి ఇచ్చింది. ఆ కళాశాల వసూలు చేసే ఫీజుల వివరాలు ఎప్పటికప్పుడు అధికారిక వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేయాలని తెలంగాణ ఎంసెట్ అడ్మిషన్ల కన్వీనర్‌ను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి విజయసేన్ రెడ్డి ఆదేశించారు. బీటెక్ కోర్సులకు ఏడాదికి రూ.2,23,000గా, ఎంటెక్ కోర్సుకు రు.1,51,600, ఎంబిఎ, ఎంసిఎ కోర్సుకు రు.1,40,000లకు పెంచేందుకు కోర్టు చైతన్యకు అనుమతించింది. పెరిగిన ఫీజులు కోర్టు తుది తీర్పుకు లోబడి ఉండాలని కోర్టు స్పష్టం చేసింది..

## ఛత్తీస్‌గఢ్‌లో లొంగిపోయిన 22 మంది మావోయిస్టులు

(మొదటి తరువాయి)

ప్రాంతంలో చురుగ్గా ఉన్న 22 మంది మావోయిస్టులు గురువారం ఎస్పీ రాబిన్‌సన్ గుడియా ముందు లొంగిపోయారు. వీరిలో కుతుల్ ఏరియా కమిటీ కమాండర్ సుఖ్‌లాల్ కూడా ఉన్నట్లు పోలీసులు శుక్రవారం వెల్లడించారు. లొంగిపోయిన 22 మంది మావోయిస్టులపై మొత్తం రూ.37 లక్షల రివార్డు ఉన్నట్లు తెలిపారు.

## హిందుత్వ రక్షణకే బీజేపీలో చేరా

(మొదటి తరువాయి)

ప్రజలకు సేవ చేయడం, దేశానికి సేవ చేయడం, హిందుత్వాన్ని రక్షించడం అనే లక్ష్యంతో నేను బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నాను. బీజేపీ నన్ను నమ్మి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా మూడుసార్లు గోషామహల్ నుంచి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చింది. ఇందుకు బీజేపీ నాయకత్వానికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈరోజు భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నా రాజీనామాను ఆమోదించారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేయాలనే కలతో పగలు, రాత్రి పని చేస్తున్న లక్షలాది మంది బీజేపీ కార్యకర్తల బాధను నేను ఢిల్లీకి తెలియజేయలేకపోవచ్చు. నేను ఈ నిర్ణయం ఏ పదవి, అధికారం లేదా వ్యక్తిగత ఆసక్తి కారణంగా తీసుకోలేదని స్పష్టం చేయాలనుకుంటు-న్నాను. నేను హిందుత్వానికి సేవ చేయడానికి పుట్టాను. నా చివరి శ్వాస వరకు హిందుత్వం కోసం పని చేస్తూనే ఉంటాను. హిందుత్వం, జాతీయత, సనాతన ధర్మాన్ని రక్షించడానికి నేను ఎల్లప్పుడూ పూర్తి భక్తి, నిజాయితీతో పని చేస్తాను. నా చివరి శ్వాస వరకు సమాజ సేవ, హిందూ సమాజ హక్కుల కోసం నా గొంతుకను వినిపిస్తూనే ఉంటాను. జై శ్రీ రామ్' అంటూ రాజాసింగ్ సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్టు చేశారు.

## రామచందర్ రావుకు బీజేపీ అధ్యక్ష పదవా

(మొదటి తరువాయి)



చెప్పాలని డిమాండ్ చేశారు భట్టి. రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరుపుతోందన్నారు. త్వరలోనే తెలంగాణలో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకువస్తామని.. న్యాయశాఖ దీనిపై పనిచేస్తోందని చెప్పారు. రోహిత్ ఆత్మహత్యకు కారణమైన బండారు దత్తాత్రేయకు గవర్నర్ పదవి, ఏబీవీపీ నాయకుడు సుశీల్ కుమార్‌కు ఢిల్లీ యూనివర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్, రామచందర్ రావుకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఇచ్చారన్నారు. 2016లో యూనివర్శిటీ యాజమాన్యం రోహిత్ వేములపై చర్యలు తీసుకునేలా యూనివర్శిటీ వద్ద రామచందర్‌రావు ఆందోళన చేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం దళితులు భయపడేలా బీజేపీ వ్యవహరిస్తోందని మండిపడ్డారు. దళితులు, ఆదివాసీలకు దేశంలో గౌరవం లేకుండా బీజేపీ ప్రవర్తిస్తోందని విమర్శించారు. దేశంలో దళితులు, ఆదివాసీలకు వ్యతిరేకంగా వ్యవహరించే వారికి బీజేపీ పదవులు ఇస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ వ్యవహరిస్తున్న తీరు ఆందోళనకరమన్నారు ఉపముఖ్యమంత్రి. రాజ్యాంగానికి వ్యతిరేకంగా బీజేపీ వ్యవహరిస్తోందని ఫైర్ అయ్యారు. దేశంలో వందల ఏళ్లుగా వెనుకబడిన వర్గాలు అణచివేతకు గురవుతున్నాయని తెలిపారు. దేశంలో ఉన్న ప్రతీ పౌరుడి హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. అలాగే రోహిత్ వేముల చనిపోతే కనీసం ఆ కుటుంబాన్ని కేసీఆర్ పరామర్శించలేదని వ్యాఖ్యలు చేశారు. ఏ రోజు కూడా యూనివర్శిటీల సంక్షేమాన్ని పట్టించుకోలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దుయ్యబట్టారు.

## 2025 జూలై 12, శనివారం తెలుగు పంచాంగం




మాసం - పక్షం
మాసం: ఆషాఢమాసం (అమాంత)
పక్షం: శుక్లపక్షం
తిథి
దశమి: జూలై 11 సా. 3:05 నుంచి జూలై 13 రా. 4:20 వరకు
నక్షత్రం
రీతి (శ్రవణ): జూలై 11 ఉ. 8:03 నుంచి జూలై 12 ఉ. 7:02 వరకు
ధ్రువ: జూలై 12 ఉ. 7:02 నుంచి జూలై 13 ఉ. 6:05 వరకు
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:18 - 5:05
అపరాహ్న ముహూర్తం: మధ్యాహ్నం 12:00 - 12:51
అశుభ సమయాలు
రాహుకాలం: 12:22 PM - 2:00 PM
యమగండం: ఉదయం 7:33 AM - 9:08 AM
దుర్ముహూర్తం: ఉదయం 11:03 AM - 11:56 AM
వర్జ్యం: ఉదయం 8:07 AM - 9:55AM

## ఆలయ అభివృద్ధే లక్ష్యం

● నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి



**తిమ్మాపూర్, జూలై 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలోని శ్రీ సీతారామ లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంలో నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, "ఆలయ అభివృద్ధే నూతన పాలకవర్గం ప్రధాన లక్ష్యంగా ఉండాలి. జాతరల సమయంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి" అని సూచించారు. పూర్తి పనులను వేగంగా పూర్తి చేయాలన్న ఆయన, ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమానికి ముందు ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చైర్మన్ బండారిపెల్లి లక్ష్మణ్, గాజుల అంజయ్య, బూత్కూరి శ్రీనివాస్, కవ్వంపల్లి మహేశ్, జినుక శ్రీనివాస్, గోలి లక్ష్మి, కందుకూరి లక్ష్మిరాజం తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యనిర్వహణాధికారి నాగుల అనిల్ కుమార్ ప్రమాణం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే, చైర్మన్, సభ్యులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్.ఎల్. గౌడ్, పార్టీ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్, రేవంత్‌కు పాలాభిషేకం



**కుత్బుల్లాపూర్, జూలై 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ రాష్ట్రం బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో కీలక తీర్మానం చేశారు. లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా తీసుకున్న ఈ నిర్ణయాన్ని ప్రజలు అభినందించగా, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పాలాభిషేకం కార్యక్రమం గొప్ప ఉత్సాహాన్ని సంతరించుకుంది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నేత, టీపీసీసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి నేతృత్వంలో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం జరిపారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖ నేతలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మేడ్చల్, కుత్బుల్లాపూర్, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జులతో పాటు, మాజీ మేయర్లు, ఎమ్మెల్సీలు, శాసన సభ్యులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, వివిధ సంస్థల చైర్మన్లు పాల్గొన్నారు.

## బోనాల పండుగ ఏర్పాట్లకు ముందస్తు సమావేశం



**మనోహరాబాద్, జూలై 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కాళ్లకల్ గ్రామంలో ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో నిర్వహించే బోనాల పండుగకు సంబంధించి శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 20 వ తేదీన ఆదివారం రోజున బోనాల ఉత్సవాలు నిర్వహించాలని గ్రామ పెద్దల సమక్షంలో నిర్ణయించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పని పటల వారు ఎవరి పని వారు నిర్ణిత సమయంలో పూర్తి చెయ్యాలని, బోనాల పండుగలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాళ్లకల్ తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు వీరబోయిన గోపాల్, ఉట్ల సత్యనారాయణ, ఎర్కలి నర్సింహ, కొత్తకాపు శ్రీనివాస్, కటిక అశోక్, బీజేపీ నాయకులు కొత్తూరి మల్లేష్, బోలబోయిన ఎల్లేష్ యాదవ్, వర్గంటి మురళి, బి.ఆర్.యస్ నాయకులు బొలెబోయిన రాజు యాదవ్, చాకలి బాలేష్ మరియు గ్రామంలోనీ కుల సంఘాల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## సుంకిరెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం





**కల్వకుర్తి, జూలై 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి నియోజకవర్గంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ - సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం ప్రజల ఆదరణతో ఘనవిజయం సాధించింది. ఏడు రోజుల పాటు నిరంతరంగా కొనసాగిన ఈ శిబిరంలో 6000 మందికి పైగా ప్రజలు హాజరై, 4500 మందికి కంటి పరీక్షలు, 2800 మందికి ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు. 170 మంది కంటి శుక్లాల పేషెంట్లలో, ఇప్పటివరకు 110 మందికి విజయవంతంగా సర్జరీలు పూర్తయ్యాయి. మిగిలిన సర్జరీలు సోమవారం వరకు కొనసాగనున్నాయి. శంకర నేత్రాలయ చెన్నై వైద్య బృందం సహకారంతో కల్వకుర్తి సీకేఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ శిబిరం, నిరుపేదలకు కంటి చూపు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటైంది. ఈరోజు చివరి రోజు కావడంతో 1200 మందికి పైగా హాజరయ్యారు. 800 మందికి పరీక్షలు, 550 మందికి అద్దాల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా సుంకిరెడ్డి మాట్లాడుతూ, "ప్రజల స్పందన ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. కంటి ఆరోగ్యంపై అవగాహన పెంచడం, అవసరమైన వారికి సర్జరీలు చేయడం మా బాధ్యతగా భావిస్తున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు, నరేందర్ గౌడ్, యూసుఫ్ బాబా, గణేష్, రఘు, యాదయ్య, శ్రీపతి, శేఖర్, నాగిళ్ల శివ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళా సంఘంలో సభ్యత్వం తీసుకోవాలి

● డీఆర్డీఓ కాలింలిని పిలుపు



**ఎలిగేడు, జూలై 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పెద్దపెల్లి జిల్లా డిఆర్డిఓ కాలింలిని శుక్రవారం మహిళా శక్తి సంబరాల్లో మాట్లాడుతూ, ప్రతి మహిళా మహిళా శక్తి సంఘంలో సభ్యురాలిగా చేరాలి అని పిలుపునిచ్చారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన చర్యలు ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా చేరిన మహిళా సంఘ సభ్యులను ఆహ్వానించారు. సంఘాల్లో చేరకుండా ఉన్న నిరుపేద మహిళలు తప్పకుండా సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. ఈ సంబరాలు ఈ నెల 18వ తేదీ వరకు కొనసాగనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ సంస్కృత సారధి బృందం ఆకట్టుకునే సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించింది. గ్రామ సంఘాల వివోలు, అధ్యక్షులు, నూతన మహిళా సంఘాల సభ్యులు, ఏపిఎం, సిసి తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మంత్రుల పర్యటన



**కల్వకుర్తి, జూలై 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు పర్యటించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా కల్వకుర్తి నుండి తలకొండపల్లి వరకు 22 కిలోమీటర్ల BT రోడ్డుకు రూ.65 కోట్ల వ్యయంతో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. కల్వకుర్తి పట్టణంలో రూ.45.50 కోట్లతో నిర్మించనున్న 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన అనంతరం మంత్రులు పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా పర్యటనలో, మెడికల్ కాలేజీ భవనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డితో కలిసి మంత్రులు ప్రారంభించారు. అనంతరం వనమహోత్సవంలో భాగంగా మెడికల్ కాలేజీ ప్రాంగణంలో మొక్కలు నాటారు. తుడితుర్తి మండలంలో నూతనంగా నిర్మించనున్న ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు కూడా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూచికుళ్ళ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, డాక్టర్ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ

● నల్లగొండలో 12 మందికి నివేశన స్థలాలు



**మానకొండూర్, జూలై 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం నల్లగొండ గ్రామంలో 12 మందికి నివేశన స్థలాలు కేటాయిస్తూ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఇంటి స్థలం లేని వారికి ప్రభుత్వం ఆధ్వర్యంలో స్థలాలు ఇచ్చి ఇళ్లు మంజూరు చేస్తామని, నల్లగొండ ఉదంతం ఇందుకు నిదర్శనమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. స్థలాల కేటాయణకు కృషి చేసిన తిమ్మాపూర్ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డిను ప్రత్యేకంగా అభినందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఆరు గ్యారంటీ హామీలను అమలు చేస్తోందని, 18 నెలల్లో అనేక పథకాలు అమలయ్యాయని, 60వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిందని వివరించారు. త్వరలో మరిన్ని ఉద్యోగాల భర్తీకి కసరత్తు జరుగుతోందని తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి అప్పులపాలవకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకోవాలని సూచించారు. అవసరమైన వారికి నిమ్స్‌లో మెరుగైన వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి విజయకుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్.ఎల్. గౌడ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలు పాల్గొన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం**
ఇబ్రహీంపట్నం లోని ప్రభుత్వ గిరిజన బాలికల కళాశాల వసతి గృహంలో ఫిన్టెక్ వారి సహకారంతో సి ఎస్ ఆర్ నిధులతో 1 కోటి 10 లక్షల వ్యయం తో చేపట్టిన పలు పనులను ప్రారంభించిన గౌరవ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి , రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ శ్రీమతి నేరెళ్ల శారద ఈ కార్యక్రమం నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులుపలువురు విద్యార్థులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణకు సైకిల్ ర్యాలీ

● మానేరు సమితి ఆధ్వర్యంలో చైతన్య కార్యక్రమం



**కరీంనగర్, జూలై 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్‌లో మానేరు పర్యావరణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సైకిల్ ర్యాలీ పర్యావరణ పరిరక్షణకు చైతన్యం కలిగించేలా సాగింది. స్థానిక వైశ్య భవనం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీలో సమితి అధ్యక్షులు తోట లక్ష్మణరావు మాట్లాడుతూ, "సైకిళ్లు పర్యావరణాన్ని కలుషితం చేయకుండా, ఆరోగ్యాన్ని మెరుగుపరచే సాధనంగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు. పెట్రోల్, డీజిల్ వాహనాల వినియోగం వల్ల గాలి కాలుష్యం పెరుగుతోందని, అలాంటి పరిస్థితుల్లో తక్కువ దూరాలకు సైకిళ్లు వినియోగించడం అవసరం అని సూచించారు. పైడిల్ పవర్ ద్వారా సైకిళ్లు నడవడం వల్ల ఇంధన అవసరం లేకుండా, పర్యావరణానికి హాని లేకుండా, ఆరోగ్యానికి మేలు కలుగుతుందని వివరించారు. విద్యుత్ లేకుండా చిన్న పరిశ్రమలు, నీటి పంపింగ్ వంటి అవసరాలకు కూడా పైడిల్ శక్తిని వినియోగించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిదుర సురేష్, సామ నారాయణ, కొమురవెల్లి వేంకటేశం, పెద్ది విద్యాసాగర్, తోడుపునూరి దశరథం, గంగిశెట్టి సత్యనారాయణ, రామిడి శ్రీధర్, కైలాస నవీన్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# జర్పుల రాధాకృష్ణ ఐదవ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు





**కడ్తాల్, జూలై 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కడ్తాల్ మండల కేంద్రంలో జర్పుల రాధాకృష్ణ ఐదవ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జర్పుల ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. ట్రస్ట్ వ్యవస్థాపకుడు జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ, "నా కుమారుడిని ప్రజల గుండెల్లో సేవల రూపంలో చూస్తున్నాను. బడుగు, బలహీన వర్గాల కోసం ట్రస్ట్ నిబద్ధతతో పనిచేస్తోంది" అని పేర్కొన్నారు. వర్ధంతి సందర్భంగా 137 మృతుల కుటుంబాలకు రూ.5000 చొప్పున రూ.6,85,000 ఆర్థిక సాయం, పేద మైనారిటీ విద్యార్థి చదువుకు రూ.2,75,000, ఆలయాల అభివృద్ధికి రూ.76,000 విరాళం అందించారు. తుల్జా భవాని ఆలయానికి రూ.51,000, ముదివెన్, రానుంతల గ్రామాల ఆలయాలకు రూ.25,000 చొప్పున విరాళాలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, అంజయ్య యాదవ్, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈటా గణేష్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ గోవర్ధన్, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జెడ్పిటిసి విజిత రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, డైరెక్టర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్

● కాంగ్రెస్ నాయకులకు ఘనంగా పాలాభిషేకం



**నిజాంపేట్, జూలై 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో చారిత్రాత్మక తీర్మానం చేశారు. ఈ నిర్ణయం లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా ఉండటంతో, కాంగ్రెస్ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హనుమంత్ రెడ్డి గారు నాయకులతో కలిసి రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రేవంత్ రెడ్డి, బట్టి విక్రమార్క, బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారి చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు.

# మునిసిపాలిటీ సిబ్బందికి పోషకాహారం పై అవగాహన కార్యక్రమం

● మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరం
● వైద్య శిబిరంలో మున్సిపల్ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు
● ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన ముఖ్య అతిథి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి




**షాద్ నగర్, జూలై 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఈరోజు మధ్యాహ్నం షాద్నగర్ మున్సిపల్ ఆఫీసులో షాద్నగర్ మున్సిపల్ కమిషనర్ వి.సునీత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరమునకు, ముఖ్యఅతిథిగా షాద్నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి.విజయలక్ష్మి వచ్చి, మునిసిపల్ లో పనిచేస్తున్న ఆర్పి లకు మరియు మున్సిపల్ సిబ్బందికి బ్రెస్ట్ క్యాన్సర్ పైన ఆరోగ్య అవగాహన కల్పించారు. స్త్రీలలో బ్రెస్ట్ క్యాన్సరు మొదటి స్టేజ్ లోనే ఎలా గుర్తుపట్టాలో, సెల్ఫ్ టెస్ట్ ఎలా చేసుకోవాలో, తదుపరి బ్రెస్ట్ స్కానింగ్ గురించి, వారు తీసుకునే పోషక హారముపై అవగాహన కల్పించారు. ఆరోగ్య శిబిరమునకు హాజరైన మున్సిపల్ ఆర్పి లకు మరియు సిబ్బందికి మొత్తం 26 మందికి బీపీ మరియు సుగరు పరీక్షలు నిర్వహించారు. ఇందులో 18 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 18 మందిలో ముగ్గురికి కాంట్రాక్ట్ ఉంది అని గుర్తించారు. మిగతా వారందరికీ వారి యొక్క ప్రాబ్లమ్స్ కు సంబంధించిన మందులు అందజేశారు అని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చించోడు వైద్యాధికారి డాక్టర్ స్రవంతి, ఎంఎల్ హెచ్పి వైద్య అధికారులు డాక్టర్ కార్తీక్, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ సంధ్య, డాక్టర్ ప్రవీణ, హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు, ఆప్తాల్ మిక్ ఆఫీసర్ రమేష్, మునిసిపల్ ఆఫీస్ సాయికుమార్, రెహమాన్ , శివ, యాదమ్మ, హెల్త్ సూపర్వైజర్ చంద్రకళ, మునిసిపల్ ఆర్పీలు మరియు మున్సిపల్ సిబ్బంది, ఏఎన్ఎంలు ఇస్తేర్ రాని, విజయలక్ష్మి మరియు ఏ సెంటర్ ఆశాలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు కల్పించటం చరిత్రాత్మక నిర్ణయం

● ప్రభుత్వ సలహాదారు కే. కేశవ రావు
● గాంధీ భవన్ లో ఘనంగా బీసీ రిజర్వేషన్ సంబరాలు
● రిజర్వేషన్ పెంపుదలకు అన్ని పార్టీలు సహకరించాలి - మంత్రి వాకిటి శ్రీహరి
● సమన్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం
● రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
● సంబరాల్లో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**హైదరాబాద్, జూలై 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రివర్గ సమావేశం లో రిజర్వేషన్లు కల్పించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలపటం చరిత్రాత్మక నిర్ణయమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కె. కేశవ రావు తెలిపారు. విద్య, ఉద్యోగాలతో పాటు.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బీసీలకు ఈ మేరకు రిజర్వేషన్లు కల్పించే రెండు బిల్లులను ఈ ఏడా మార్చిలో శాసనసభ ఆమోదించింది. ఇటీవలే పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన అంశంపై హైకోర్టు కూడా నెలాఖరులోపు రిజర్వేషన్లు ఖరారు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. వీటన్నింటిపై చర్చించిన మంత్రివర్గం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో మంత్రి వాకిటి శ్రీహరి రిజర్వేషన్ పెంపుదలకు అన్ని పార్టీలు సహకరించాలని కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గారు మాట్లాడుతూ... సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమని పేర్కొన్నారు. అదేవిధంగాఎన్నో దశాబ్దాలుగా రిజర్వేషన్ పెంపుదల కోసం ప్రయత్నం చేసి సాధించలేకపోయామని,కానీ నేడు ఎంతో పట్టుదలతో కామారెడ్డి డిక్లరేషన్ అమలుకోసం కోర్టు పరంగా చిక్కులు రాకుండా డెడికేషన్ కమిషన్ నియమించామని తెలిపారు. రిజర్వేషన్ పెంపుదలకు రాష్ట్రం ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి సారధ్యంలో అతి త్వరలో రిజర్వేషన్లు అమలుచేసి చిరకాల స్వప్నము సాధించబోతున్నామని తెలిపారు.

# వెల్దండ ఆరోగ్య కేంద్రానికి నిధుల కోసం వినతి

● మంత్రి సానుకూల హామీ



**వెల్దండ, జూలై 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన రోడ్డు పనుల శంకుస్థాపన కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటేష్ గౌడ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెల్దండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నిధుల మంజూరుపై మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం నిధుల లేమితో ఆసుపత్రి నిర్మాణ పనులు నిలిచిపోయిన పరిస్థితిని వివరించిన మట్ట వెంకటేష్ గౌడ్, రూ.55 లక్షల నిధులు కేటాయించాలని వినతిపత్రం ద్వారా విన్నవించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి, త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# గురుపౌర్ణమి సందర్భంగా సేవామూర్తులకు ఘన సన్మానం



**నాగర్‌కర్నూల్, జూలై 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్‌కర్నూల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో గురుపౌర్ణమి సందర్భంగా విశిష్టులైన సుందరాచార్యులు, పోలోజ్ సత్యం, గోపాల చారిని ఘనంగా సన్మానించారు. విద్య, కళా, సాహిత్య రంగాల్లో చేసిన సేవలకు అవార్డులు అందుకున్న వీరి జీవిత ప్రయాణం ఆకర్షణీయంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షులు చెవ్వ ప్రమోద్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నారాయణ చారి, సీనియర్ నాయకులు రమేష్ గౌడ్, వారధి శ్రీను, కొండకింది జగదీశ్వర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, సూరి, ప్రతాపచారి, గోపాల బాల మల్లయ్య, శివా, రాజు పవన్, గణేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



**అమ్రాబాద్, జూలై 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అమ్రాబాద్ మండల కేంద్రంలో రహదారుల విస్తరణ పనులను టీపీసీసీ ఉపాధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ శుక్రవారం పరిశీలించారు. అనంతరం స్థానికులతో మాట్లాడిన ఆయన, "మండల అభివృద్ధికి ప్రజల సహకారం కీలకం. రోడ్డు సమస్యల పరిష్కారానికి అందరూ ముందుకు రావాలి" అని సూచించారు. అమ్రాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రహదారుల విస్తరణతో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సహకారంతో మండల కేంద్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలన్నదే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, వివిధ సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మానకొండూర్ మార్కెట్‌కు రూ.161 లక్షల అభివృద్ధి నిధులు

**మానకొండూర్, జూలై 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో రూ.161 లక్షలతో అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రంగంపేట నాబార్డ్ గోదాం వద్ద కాంపౌండ్ వాల్, సీసీ రోడ్లు నిర్మించనున్నారు. నిధుల మంజూరుపై చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, డైరెక్టర్లు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

# మాడ్గులలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రులు




మాడ్గుల, జూలై 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండల కేంద్రంలో శుక్రవారం రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు పాల్గొన్న కార్యక్రమం అభివృద్ధి, సంక్షేమానికి దిశానిర్దేశంగా నిలిచింది. ఈ సందర్భంగా 12.70 కోట్లతో 30 పడకల ఆసుపత్రి, 70 కోట్లతో డబుల్ లైన్ రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. మంత్రులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అంబేద్కర్, జ్యోతిరావు పూలే, చాకలి ఐలమ్మ, జైపాల్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, "ఉచిత కరెంటు, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ వంటి పథకాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నాం" అని తెలిపారు. జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, "ఇందిరమ్మ ప్రభుత్వం హామీలను అమలు చేస్తోంది. సన్న బియ్యానికి రూ.500 బోనస్, ఇండ్లు లేని వారికి ఇండ్లు, 200 యూనిట్ల వరకు జీరో బిల్లు కరెంటు, బీసీ కులగణనతో 42% రిజర్వేషన్" వంటి పథకాలను వివరించారు. దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ, "మాడ్గులలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కీలకం. మహిళా సాధికారత, పేదల సంక్షేమం కోసం తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోంది" అని పేర్కొన్నారు. అనంతరం 220 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి & షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, వైద్యాధికారులు, ఆర్డీఓ, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షుడి ముందస్తు అరెస్టు



వెల్దండ, జూలై 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)
వెల్దండ మండల కేంద్రంలో శుక్రవారం అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్ర మంత్రులు పర్యటించనున్న నేపథ్యంలో పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్ ను పోలీసులు ఉదయం ఇంటికి వచ్చి అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపణలు వెలువడ్డాయి. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ, "మా విద్యార్థి సంఘం ఎలాంటి కార్యక్రమం లేకున్నా ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. అరెస్టులకు భయపడేది లేదు. విద్యార్థి సమస్యలపై మా పోరాటం నిరంతరం కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు. విద్యార్థి సంఘాలపై ముందస్తు అరెస్టులు, నిర్బంధ చర్యలు ఇటీవల పలు జిల్లాల్లో తీవ్ర విమర్శలకు గురవుతున్నాయి. ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు విద్యార్థి సంఘాలు ఐక్యంగా పోరాడుతున్నాయి.

## రుద్రారం హనుమాన్ దేవాలయంలో విగ్రహాల ధ్వంసం ఘటన పై నేతల ఆగ్రహం



సంగారెడ్డి, జూలై 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)
సంగారెడ్డి జిల్లా రుద్రారం గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో అగంతకుడు చొరబడి విగ్రహాలను ధ్వంసం చేసిన ఘటనపై జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎంఎల్సీ డాక్టర్ అంజిరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు సంఘటన స్థలానికి చేరుకుని పోలీసులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఇలాంటి ఘటనలు గతంలో పటాన్ చెరు, సదాశివపేట, జిన్నారం ప్రాంతాల్లో కూడా చోటుచేసుకున్నాయని, ప్రతి సారి మతిస్థిమితం లేని వ్యక్తి, కోతుల కారణం వంటి సాకులతో వదిలేయడం హిందూ దేవతా విగ్రహాల ధ్వంసం వెనుక కుట్ర కోణం ఉందనే అనుమానాన్ని కలిగిస్తోందని నేతలు పేర్కొన్నారు. నిందితులను వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలి, లేదంటే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతాయని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్య నాయకులు రాజేశ్వర్ రావు దేశ్ పాండే, జిల్లా ఉపాధ్యక్షులు పోచారం రాములు, ప్రతాప్ రెడ్డి, బీజేవైఎం నాయకులు ప్రవీణ్, హిందూ సంఘాల నాయకులు సుభాష్, గ్రామస్థులు పెంటేష్, రాజేష్, విరారెడ్డి, సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ వ్యాపారవేత్త ఫరీద్ కి నివాళులు అర్పించిన మాజీ మంత్రి



వనపర్తి,జూలై 11(నీలగిరి ఎక్స్ ప్రెస్):
పట్టణములో ప్రముఖ వ్యాపారవేత్త ఫరీద్ అనారోగ్యంతో రాత్రి మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో పార్థివదేహానికి నివాళులు అర్పించారు. కష్టించి పనిచేసి వ్యాపారములో అంచలంచెలుగా ఎదిగిన ఫరీద్ మరణించడం విషాదం అని ఫరీద్ మృతి పట్ల తన ప్రగాఢ సంతాపం తెలియజేసి కుటుంబ సభ్యులనుపరమార్శించారు. సందర్భంగా ఆయన వెంటగట్టు యాదవ్, వాకిటి శ్రీధర్,పి.రమేష్ గౌడ్ నందిమల్ల అశోక్,ఉంగ్లం.తిరుమల్, సయ్యద్.జహంగీర్, జోహెబ్ హుస్సేన్,గులాం ఖాదర్ ఖాన్,సయ్యద్.జమీల్, స్టార్.రహీమ్ తదితరులు ఉన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ




కరీంనగర్, జూలై 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కరీంనగర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా అధికారి డాక్టర్ వెంకటరమణ కార్యాలయం ఆవరణ నుంచి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో జనన రేటు తగ్గుతున్నప్పటికీ జనాభా పెరుగుతోందని, దీనికి స్త్రీ విద్య, వివాహ వయస్సు పెరుగుదల, గర్భ నిరోధక సాధనాల అందుబాటు వంటి అంశాలు కారణమని వివరించారు. ప్రభుత్వం జనాభా స్థిరీకరణకు మాతా శిశు ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, 102 అంబులెన్స్ సేవలు, పోషణ అభియాన్, జననీ సురక్ష యోజన వంటి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. వృద్ధుల నిష్పత్తి పెరుగుతున్న నేపథ్యంలో వారికి తగిన ఆరోగ్య సంరక్షణ, సామాజిక భద్రత అవసరమని సూచించారు.కుటుంబ నియంత్రణలో ఉత్తమ సేవలందించిన వైద్యులు డాక్టర్ మహమ్మద్ అలీమ్, డాక్టర్ నిక్కత్ పర్వీన్, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. శాశ్వత నియంత్రణ పద్ధతులు అవలంబించిన దంపతులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారులు, నర్సింగ్ విద్యార్థులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం

● కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, జూలై 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కరీంనగర్ జిల్లా కోతిరాంపూర్ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన "శుక్రవారం సభ"లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఆకుకూరలు, కూరగాయలు, తృణధాన్యాలతో కూడిన సమతుల ఆహారం తీసుకోవాలని, ఆరోగ్య మహిళ పరీక్షలు ప్రతి ఆరు నెలలకు ఒకసారి చేయించుకోవాలని సూచించారు. ఈ పరీక్షల ద్వారా గత ఏడాది 13 మంది మహిళల్లో క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించగలిగామని తెలిపారు. గర్భిణీ, బాలింతలు అంగన్వాడీ కేంద్రాల్లో అందుతున్న సేవలను వినియోగించుకోవాలని, బిపి, షుగర్ వంటి వ్యాధులకు అవసరమైన మాత్రలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా లభిస్తున్నాయని వివరించారు. గర్భిణీలకు నాలుగు ఉచిత వైద్య పరీక్షలు, టీఫా స్కానింగ్ కూడా అందుబాటులో ఉందని తెలిపారు. చదువు మధ్యలో ఆపేసిన స్వయం సహాయక సంఘాల సభ్యులు ఓపెన్ స్కూల్‌లో చేరి పదవ తరగతి, ఇంటర్ పూర్తి చేయాలని సూచించారు.మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, శుక్రవారం సభల ద్వారా మహిళల కుటుంబ, ఆరోగ్య సమస్యలకు పరిష్కార మార్గాలు చూపుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, మెప్మా పీడీ వేణుమాధవ్, సిడిపిఓ సబిత, వైద్య, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్రాబాద్‌లో నోటు పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



అమ్రాబాద్, జూలై 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)
అమ్రాబాద్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నోటు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేసిన అనంతరం, పాఠశాల మౌలిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "నేటి బాలలే రేపటి పౌరులు. విద్యార్థులను సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం" అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో తాలుక ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజగోపాల్, మండల అధ్యక్షుడు హరి నారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటయ్య, కిసాన్ సెల్ అధ్యక్షుడు బాల్ లింగం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద కేంద్రంలో గురు పౌర్ణమి

● పాల్గొన్న ఏడెల్లి అజయ్



బాగ్ లింగంపల్లి, జూలై 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
గురు పూర్ణిమ సందర్భంగా బాగ్ లింగంపల్లి లో ఉన్న కన్యాకుమారి వారి శ్రీ వివేకానంద కేంద్రంలో రంగాచార్యులు మరియు సదానంద కక్డే ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవం లో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి సంయుక్త కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్ పాల్గొన్నారు. వ్యాస మహర్షి పుట్టిన తిది ఆషాడ మాస శుద్ధ పూర్ణిమనాడు జన్మించారు, కాబట్టి వారి పుట్టినరోజు సందర్భంగా గురుపూర్ణిమ జరుపుకోవడం జరుగుతుందనీ, వ్యాసభగవానుడు స్వయానా విష్ణు స్వరూపుడు వేదాలని, ఉపనిషత్తులని, పురాణాలని, భాగవత, రామాయణాలని, భగవద్గీతను సరైన పద్ధతిలో విభజించి ప్రజలకు చేరువ చేయడంలో వారి కృషి ఎంతగానో ఉందని అన్నారు. అందువలన వారు జయంతిని పురస్కరించుకొని గురుపూర్ణిమ ఉత్సవాలు జరుపుకుంటామని గురువు అంటే అంధకారాన్ని పాల ద్రోలేటువంటివారు అని అర్థం ప్రతి ఒక్కరు తమకు ఏదో ఒక రూపంలో గురువుగా భావించినటువంటి అన్ని రోజులు సన్మానించుకోవాల్సిన అవసరం ఉందని, మన తర్వాత తరాలకు ఈ గురు పరంపరని పరిచయం చేయాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జనార్ధన్, విశ్వనాథ శాస్త్రి, సురేష్, ములుగు వెంకటేష్, దీప, సుశీల, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి కోసం పచ్చని ఉద్యమం

● ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి, జూలై 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పెద్దపల్లి పట్టణంలోని ఐ.టీ.ఐ కళాశాలలో శుక్రవారం వన మహోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, డీఎఫ్ఓ, మున్సిపల్ కమిషనర్ తదితరులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రాణవాయువు కోసం చెట్లు అవసరం. ప్రతి ఇంటి ఆవరణలో కనీసం రెండు మొక్కలు నాటాలి. పుట్టినరోజు, పెళ్లి వంటి శుభకార్యాల సందర్భంగా మొక్కలు నాటడం అలవాటుగా మార్చుకోవాలి" అని సూచించారు. 18 కోట్ల మొక్కల లక్ష్యాన్ని సాధించేందుకు ప్రజలంతా కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.రోడ్ల పక్కన, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటేందుకు ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజలు, విద్యార్థులు ముందుకు రావాలని తెలిపారు. ఐ.టీ.ఐ మైదానంలో వాకింగ్ చేసే వారికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్, అటవీ శాఖ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ

● మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి



**మానకొండూర్, జూలై 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మానకొండూర్ మండల కేంద్రంలోని చెరువు గట్టు, మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం వన మహోత్సవం సందర్భంగా మొక్కలు నాటి నీరు పోశారు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా అదనపు కలెక్టర్ అశ్వినీ తనాజీ వాకడేతో కలిసి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించాలంటే విరివిగా మొక్కలు నాటాలి. పచ్చదనం పెరిగితేనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుంది" అని పేర్కొన్నారు. ప్రకృతి రక్షణతోనే మానవాళికి మనుగడ ఉందని, ప్రజల జీవన విధానంలో పర్యావరణ పరిరక్షణ భాగమవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్, అటవీశాఖ రేంజర్ బుర్ర లత, ఎంపీవో వరలక్ష్మి, తహసీల్దార్, రెవెన్యూ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ కమిటీ ప్రతినిధులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధమ్మ ఆర్థిక సహకారంతో...

● శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంకు రెండు బస్సులు ఏర్పాటు



**అచ్చంపేట, జూలై 11(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
శ్రీ ఉమామహేశ్వరం క్షేత్రం కు భక్తుల సౌకర్యార్థం దృష్టిలో పెట్టుకొని ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ మరియు ఈవో పాలక మండల సభ్యుల విజ్ఞప్తి మేరకు.. సిబిఎం ట్రస్ట్ నుంచి డాక్టర్ చిక్కుడు అనురాధ గారి ఆర్థిక సహకారంతో రెండు బస్సులను కొండ దిగువ నుండి కొండపైకి బస్సులను ఏర్పాటు చేశారు.
ఉమామహేశ్వర దేవస్థానం ను అన్ని రకాల అభివృద్ధి చేయడానికి తమ వంతు సహకారం ఎప్పటికి ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు...
కొండ పైకి బస్సుల సౌకర్యాన్ని ప్రజలు వినియోగించుకొని శ్రీ ఉమామహేశ్వర స్వామి కృపకు పాత్రులు కాగలరని భక్తులకు సూచించారు . ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ మాధవరెడ్డి మరియు పాలక మండల సభ్యులు ఆలయ అర్చకులు వివిధ విభాగాల చైర్మన్లు సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు

# మార్పు మీ చేతుల్లోనే!








ఓటే ఆయుధం ఓటే మార్పు. కానీ ఆ ఓటు విలువను ఎప్పుడూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో మాత్రమే గణించే పరిస్థితి కనిపిస్తుంది. ప్రజల నిత్యజీవితానికి నేరుగా సంబంధించినది మాత్రం ు స్థానిక సంస్థలే. ప్రజాస్వామ్య నిర్మాణంలో గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల పాత్రను పట్టించుకోకపోవడం ఆత్మవంచనతో సమానం. మన వనపర్తి జిల్లాలోనే చూసినా మంచినీరు వస్తుందా? రోడ్డుపైన నడవగలుగుతున్నామా? వీధుల్లో వెలుగు ఉందా? ఈ ప్రతీ చిన్న సమస్యకూ పరిష్కారం చెబే అధికారం స్థానిక ప్రజాప్రతినిధుల చేతుల్లోనే ఉంది. కాబట్టి ఓటుతో మొదలయ్యే మార్పు, మన పరిసరాల నుండి ప్రారంభమవ్వాలి.

**● ఓటుతో మార్పు- బాధ్యతగా ఓటు**

ఒక్క ఓటుతో ఓ గ్రామం ముఖం మారుతుంది. పట్టణాల పురోగతికి గుండెచప్పుడు వేయిస్తుంది.
అందుకే ప్రతి ఒక్కరూ ఈసారి చోటు చేసుకునే స్థానిక సంస్థల ఎన్నికల్లో బాధ్యతతో ఓటు వేయాలి. అర్హత ఉన్న, సేవాభావంతో ఉన్న, నిజాయితీ గల అభ్యర్థులను గుర్తించాలి. కులం, మతం, వర్గం అనే ముసుగుల వెనుక కూర్చున్న నాయకత్వాన్ని కాదని సామర్థ్యం కలిగిన నాయకుడిని ముందుకు తేవాలి. ఓ మంచి అభ్యర్థి ఎంపికైతే, అతని తరఫున ప్రచారం చేయాలి. ఇతరులకు అవగాహన కల్పించాలి. ఎన్నికల తరువాత ప్రశ్నించే ధైర్యం మన దగ్గర ఉండాలి. వాటర్ ప్రాబ్లం, డ్రెయిన్ సమస్య, రోడ్డు పనులు, శానిటేషన్ వంటి జీవనవిధానంతో ముడిపడి ఉన్న అంశాల్లో తన బాధ్యతను నిర్వర్తించడంలో ప్రజాప్రతినిధి జాప్యం చేస్తే - ప్రశ్నించండి గళమెత్తండి.

**పార్టీ కాదు... వ్యక్తి ముఖ్యుడు**

ఎవరు అధికారంలో ఉన్నారు అన్నదానికంటే ఎవరు అర్హులు అన్నదే ప్రధానంగా పరిగణించాలి.
పార్టీకి ఓటు వేయడం కాదు పరిపాలనకు పావుగా నిలిచే వ్యక్తిని ఎన్నుకోవడం ముఖ్యం. మన భవిష్యత్, మన పిల్లల భవిష్యత్, మన గ్రామం - పట్టణం అభివృద్ధి ఇదంతా మన చేతుల్లోనే ఉంది.
ఓటు వేయడం ఓ బాధ్యత కాదు అది ఓ శక్తి. మార్పును మలిచే శక్తి!

**● మార్పు మన నుంచే మొదలవ్వాలి**

ఈసారి అయినా మనం మారాలి. మన నాయకత్వాన్ని మనమే నిర్మించుకోవాలి. సుదీర్ఘ కాలం ప్రభుత్వంపై ఆధారపడే ధోరణికి ముగింపు పలికించాలి. సామాజికంగా చైతన్యంతో ముందుకు సాగాలి. అవినీతి గూటాలకు గట్టి చెక్ వేయాలి.

ఓటే మార్గం... ఓటే మార్పు... ఓటే అభివృద్ధికి మెట్టు.
మీరే మార్పు... మీ చేతుల్లోనే భవిష్యత్!

వ్యాసకర్త
**గంగవరం రామకృష్ణారెడ్డి**
**సామాజికవేత్త**



# ఉపాధ్యాయుల సమస్యలపై తపస్ ఉద్యమం

● క్యాష్‌లెస్ హెల్త్ కార్డులపై డిమాండ్



**హుజురాబాద్, జూలై 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సైదాపూర్ మండలంలోని పాఠశాలల్లో తపస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతిరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయ సమస్యలపై ఆయన స్పందించారు. తిరుపతిరావు మాట్లాడుతూ, "ఉద్యోగ, ఉపాధ్యాయులకు క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు వెంటనే మంజూరు చేయాలి. ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలి. ప్రభుత్వం హామీ ఇచ్చిన 10,000 పిఎస్ హెచ్‌ఎం పోస్టులను భర్తీ చేయాలి. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలి" అని డిమాండ్ చేశారు. అలాగే, పెండింగ్‌లో ఉన్న డీఏ, పీఆర్సీలను వర్తింపజేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్ధతిలో జీతాలు ప్రతి నెల మొదటి తేదీన చెల్లించాలని, కేజీబీవీ సిబ్బందికి సమ్మె కాలానికి వేతనాలు, మినిమం టైమ్ స్కేల్ వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ సీనియర్ బాధ్యులు కుమ్మరి కుంట సుధాకర్, జిల్లా మీడియా ఇంచార్జ్ బొద్దుల సత్యం, మండల అధ్యక్షులు ద్యావనపల్లి శ్రీకాంత్ రావు, ఓదెల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తపస్ సంఘంలో సభ్యులుగా చేరారు.

# ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ

● నల్లగొండలో 12 మందికి నివేశన స్థలాలు



**మానకొండూర్, జూలై 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం నల్లగొండ గ్రామంలో 12 మందికి నివేశన స్థలాలు కేటాయిస్తూ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఇంటి స్థలం లేని వారికి ప్రభుత్వం ఆధ్వర్యంలో స్థలాలు ఇచ్చి ఇళ్లు మంజూరు చేస్తామని, నల్లగొండ ఉదంతం ఇందుకు నిదర్శనమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. స్థలాల కేటాయణకు కృషి చేసిన తిమ్మాపూర్ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డిను ప్రత్యేకంగా అభినందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఆరు గ్యారంటీ హామీలను అమలు చేస్తోందని, 18 నెలల్లో అనేక పథకాలు అమలయ్యాయని, 60వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిందని వివరించారు. త్వరలో మరిన్ని ఉద్యోగాల భర్తీకి కసరత్తు జరుగుతోందని తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి అప్పులపాలవకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకోవాలని సూచించారు. అవసరమైన వారికి నిమ్స్‌లో మెరుగైన వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి విజయకుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్.ఎల్. గౌడ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కవిత విజయంగా భావిస్తూ కరీంనగర్‌లో సంబరాలు



**కరీంనగర్, జూలై 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపై రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయడం పట్ల తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజయంగా భావిస్తూ కరీంనగర్ తెలంగాణ చౌక్‌లో గుంజపడుగు హరిప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం సంబరాలు నిర్వహించారు. గత సంవత్సరం నుంచి కవిత బీసీల పక్షాన నిరంతరంగా ఉద్యమం చేయడంతోనే ఈ నిర్ణయం తీసుకుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తూల భాస్కర్ రావు, గొట్టం మహేష్, భరతం అఖిల్, మడిపల్లి వినిత్, పూసాల రణదీర్, శ్రీకాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై మంత్రివర్గ నిర్ణయంపై హనుమకొండలో పాలాభిషేకం



**హనుమకొండ, జూలై 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ ప్రజా ప్రభుత్వం మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించేందుకు ఆమోదం తెలిపిన నేపథ్యంలో, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం కృతజ్ఞత కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ సంపత్ యాదవ్ అధ్యక్షతన, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంటరీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి ధన్యవాదాలు తెలిపారు.ఎన్నికల హామీ మేరకు తీసుకున్న ఈ నిర్ణయం రాజకీయంగా బీసీల ఎదుగుదలకు మార్గం పలికిందని నేతలు అభిప్రాయపడ్డారు. "బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం ఇవ్వాలన్న రాహుల్ గాంధీ సంకల్పాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలుపరచిందనే ఆనందాన్ని వ్యక్తం చేశారు," అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తోట వెంకన్న, తాడిశెట్టి విద్యాసాగర్, రాంప్రసాద్, నెక్కొండ కిషన్, చీకటి ఆనంద్, నాగరాజు, నలబోల సతీష్, డివిజన్ అధ్యక్షులు సతీష్ యాదవ్, పూర్ణ కుమార్, మనోహర్, శ్రీధర్ రాజు, రవి, నశింజా, మేరీ, సుకన్య, సుగుణ, కరుణ, బొంత సుజాత, ఇందిరా, రజిత, మున్ని, రేవతి తదితరులు పాల్గొన్నారు.

## కోటి మంది మహిళలకు కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యం

- ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో ఎమ్మెల్యే నాయిని



**హనుమకొండ, జూలై 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కాజీపేట ఫాతిమానగర్‌లోని బాలవికాస భవనంలో మెప్మా ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రూ.2.40 కోట్ల చెక్కును మహిళా స్వయం ఉపాధి సంఘాలకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం" అని ఆయన పేర్కొన్నారు. మహిళలు ప్రభుత్వ సహకారాలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రజా పాలనలో ప్రతి మహిళా ఒక ఇందిరా గాంధీలా శక్తివంతంగా ఎదగాలన్న ఆకాంక్షను ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్ పై, కార్పొరేటర్లు, బ్యాంకు అధికారులు, మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వనపర్తి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు



**వనపర్తి,జులై 11 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ క్యాబినెట్ ఆమోదించడం పట్ల శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా 42 శాతం రిజర్వేషన్ క్యాబినెట్ ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.అనంతరం ఎమ్మెల్యే.మేఘా రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్. శ్రీనివాస్ గౌడ్, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు. రాజేంద్ర ప్రసాద్, మాజీ వైస్ చైర్మన్. బి. కృష్ణ, పాకనాటి కృష్ణ, మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్. పరుశురాం,చిన్ని కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ గృహాలకు భూమిపూజ

### మహిళలతో సంపక్తి భోజనం



**పెద్దపల్లి, జూలై 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు శుక్రవారం కదంబాపూర్, తొగరాయి గ్రామాల్లో కోటి 5 లక్షల రూపాయలతో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఇందిరమ్మ గృహాలకు భూమిపూజ, కుట్టు మిషన్ శిక్షణ కేంద్ర ప్రారంభం, సమ్మక్క సారలమ్మ గద్దెల నిర్మాణానికి ప్రహరీ పనులు ప్రారంభించారు. అనంతరం తొగరాయి గ్రామంలో మహిళలతో సంపక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "పేదలకు ఇల్లు, రేషన్ కార్డులు అందించి మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం" అని పేర్కొన్నారు. రుణమాఫీ, ఉచిత కరెంటు, ఆర్టీసీ బస్సు, ఆరోగ్యశ్రీ, వడ్ల బోనస్, బీమా సౌకర్యాలు వంటి పథకాలను వివరించారు. ఇసుక సరఫరా ట్రాక్టర్ ద్వారా గ్రామ- స్థాయికు పరిమితం చేసినట్లు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్, పార్టీ నాయకులు, లబ్ధిదారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కంఠత తో కెమిస్ట్రీలో రికార్డు

- కరీంనగర్ విద్యార్థి ప్రపంచపుటంలోకి




**కరీంనగర్, జూలై 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్‌కి చెందిన 13 ఏళ్ల కనపర్తి మన్వేంద్ర తన అద్భుత మేధస్సుతో ప్రపంచ రికార్డు సృష్టించాడు. వివేకానంద స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న ఈ బాలుడు, రసాయన శాస్త్రంలోని పీరియాడిక్ టేబుల్‌లోని 118 ఎలెమెంట్స్, వాటి అటామిక్ నెంబర్స్, మాస్ నెంబర్స్ సహా కేవలం 45 సెకన్లలో కంఠస్థం చేసి ప్రపంచపుటంలో స్థానం సంపాదించాడు. స్థానిక చేంజ్ మెమరీ అకాడమీ లో డా. వేణు కుమార్ శిక్షణతో సాధించిన ఈ ఘనత మన్వేంద్రకు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిపెట్టింది. "మన మైండ్‌లోనూ కంప్యూటర్లో ఫోల్డర్స్ క్రియేట్ చేసినట్టు మెమరీ ఫైలింగ్ విధానంతో శిక్షణ ఇచ్చాం," అని ట్రైనర్ తెలిపారు. సాధారణంగా విద్యార్థులకు 20-30 మూలకాలు తెలిసి ఉంటాయని, అయితే మన్వేంద్ర 118 ఎలెమెంట్స్‌తో పాటు వాటి అటామిక్, మాస్ నెంబర్స్‌ను పూర్తి స్థాయిలో కంఠస్థం చేసిన ఏకైక విద్యార్థిగా నిలిచాడన్నారు. ఈ సందర్భంగా సూపర్ మెమరీ చాంప్ అవార్డు, అమేజింగ్ మైండ్ ఇన్ కెమిస్ట్రీ రికార్డు మన్వేంద్ర ఖాతాలో చేరాయి. తల్లిదండ్రులు కనపర్తి మురళి, శృతి తన కుమారుడి విజయాన్ని గర్వంతో స్వీకరించారు. శిక్షణ ఇచ్చిన డా. వేణు కుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. చేంజ్ మెమరీ అకాడమీ ట్రైనర్లు తిరుపతి, హరీష్ కుమార్, అశోక్ సామ్రాట్, అఖిల్, సదానందం తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.



బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ హాస్పిటల్ నిర్వహించిన బ్లడ్ డొనేషన్ క్యాంపులో దేవిశెట్టి ఆశ్రిత్ బ్లడ్ ఇవ్వడం జరిగింది

# జులై 15న భారత్‌లో టెస్లా తొలి షోరూం ప్రారంభం..!

**న్యూఢిల్లీ -జూలై 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా భారత్‌లో అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో తొలి షోరూం ప్రారంభించనున్నట్లు తెలిసింది. మరో నాలుగు రోజుల్లో అంటే జులై 15న టెస్లా భారత్‌లో తొలి షోరూంను అఫీషియల్‌గా లాంఛ్ చేయనున్నట్లు ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ నివేదించింది. ముంబై జియో వరల్డ్‌లో ఈ షోరూం ప్రారంభించనున్నట్లు తెలిసింది. ఇందుకోసం ఇప్పటికే టెస్లా సంస్థ వై మోడల్ కార్లను చైనాలోని షాంఘై నగరంలో గల తమ ఫ్యాక్టరీ నుంచి తీసుకొచ్చినట్లు సమాచారం. డిమాండ్‌ను బట్టి ఆ తర్వాత ఢిల్లీలోనూ షో రూం ఏర్పాటు చేయాలనే ప్రణాళికతో టెస్లా ఉందని సదరు నివేదికలు వెల్లడించాయి.ఈ షోరూం కోసం ముంబై నడిబొడ్డున బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బీకేసీ) బిజినెస్ డిస్ట్రిక్ట్‌లో 4,000 చదరపు అడుగుల స్థలాన్ని టెస్లా సంస్థ అద్దెకు తీసుకున్నట్లు ఇటీవలే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. పార్కింగ్ సౌకర్యాలుగల ఈ షోరూమ్ స్పేస్‌కుగాను కంపెనీ ప్రమోటర్, బిలియనీర్ ఎలాన్ మస్క్ నెలకు రూ.35 లక్షల అద్దె చెల్లించనున్నారని తెలిసింది. అద్దె ఏడాదికి 5 శాతం పెంపు ప్రాతిపదికన ఐదేళ్ల కాలానికి యూనివ్‌కో ప్రాపర్టీస్ నుంచి లీజుకి తీసుకుంది. ఈ ప్రాపర్టీ గ్రౌండ్ ఫ్లోర్ దేశీయంగా ఏర్పాటైన తొలి యాపిల్ స్టోర్‌కు దగ్గరగా ఉంటుంది. రెంటల్ అగ్రిమెంట్ ఫిబ్రవరి 27న రిజిస్టరైంది. రూ.2.11 కోట్లు సెక్యూరిటీ డిపాజిట్‌గా కూడా టెస్లా జమ చేసినట్లు సమాచారం. ఎలన్ మస్క్ సారథ్యంలోని




టెస్లా భారత మార్కెట్‌లోకి అడుగుపెట్టేందుకు ఎంతోకాలంగా ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. భారత్ విధించే దిగుమతి సుంకాలు తమకు అడ్డంకిగా మారాయని టెస్లా గతంలోనే పేర్కొంది. అయితే, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇటీవలే అమెరికాలో పర్యటించిన విషయం తెలిసిందే. రెండు రోజుల పర్యటనలో భాగంగా టెస్లా బాస్ ఎలాన్ మస్క్ తో భేటీ అయ్యారు. ఆ భేటీలో వాణిజ్య అంశాలపై చర్చించినట్లు తెలిసింది. ఇందులో భాగంగా టెస్లా భారత్‌లో ప్రవేశానికి సంబంధించిన కీలక అంశాలను కూడా ఇరువురూ ప్రస్తావించినట్లు సమాచారం. మోదీ అమెరికా పర్యటన సమయంలోనే భారత్‌లో టెస్లా విస్తరణకు బీజం పడింది. ఆటోమొబైల్ రంగంలో కొత్త ఒరవడి సృష్టించిన టెస్లా కంపెనీ ఎలక్ట్రిక్ కార్ల మార్కెట్‌కు ఈసారి భారత్‌ను ఎంచుకుంది. యూరప్, చైనాలో అమ్మకాలు పడిపోవడంతో ఇండియాలో సొమ్ము చేసుకోవాలనే ఆలోచనతో ఉంది ఎలాన్ మస్క్ సంస్థ. అందులో భాగంగానే ముంబైలో తమ తొలి షోరూంను ప్రారంభించేందుకు సిద్ధమైంది. ప్రస్తుతం ఎలక్ట్రిక్ కార్లలో అత్యధిక అమ్మకాలతో రికార్డు నెలకొల్పిన వై మోడల్ కారు ధర పన్నులు, బీమా కలిపితే రూ. 48 లక్షలపైనే ఉండనుంది.

# అంబరాన్నంటిన కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

- ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగిన బండి సంజయ్ పుట్టినరోజు వేడుకలు
- భారీ ఎత్తున బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ , స్వీట్ల పంపిణీ , దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అల్పాహారం, అన్నదానం తో పాటు పలు సేవా కార్యక్రమాలు.
- కార్పొరేటర్ నుండి ఎంపీ , కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగిన బండి సంజయ్ తీరు కార్యకర్తలకు ఆదర్శం, స్ఫూర్తిదాయకం అన్న శ్రేణులు
- నేడు బిజెపి కీలక నేతల్లో బండి సంజయ్ ఒకరు




















**కరీంనగర్, జూలై 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుక సంబరాలు అంబరాన్నంటాయి. శుక్రవారం రోజున బండి సంజయ్ కుమార్ పుట్టినరోజును పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా బిజెపి శ్రేణులు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అన్న దాన కార్యక్రమాలు, అల్పాహారం, కేక్ కటింగ్, స్వీట్లు, మొక్కల పంపిణీ ల తో పాటు పలు సేవా కార్యక్రమాలను భారీ ఎత్తున చేపట్టారు. బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని తెలంగాణ చౌక్ లో బండి సంజయ్ జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి, స్వీట్లు, పూల మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ క్షేత్రస్థాయిలో దిగ్విజయనేత అని కొనియాడారు. కార్పొరేటర్ నుండి ఎంపీ, కేంద్రమంత్రి స్థాయికి బండి సంజయ్ ఎదిగిన తీరు కార్యకర్తలకు ఆదర్శం, స్ఫూర్తిదాయకమన్నారు. సరస్వతీ శిశు మందిరం లో విద్యనభ్యసించి న బండి సంజయ్ కుమార్ ఆర్ఎస్ఎస్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారని అన్నారు. ఆర్ఎస్ఎస్ లో ఘటన్ నాయక్ గా, ముఖ్య శిక్షక్ గా ప్రాథమిక విద్యా స్థాయిలోనే బండి సంజయ్ పని చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)లో, బిజెపి కరీంనగర్ పట్టణ ఉపాధ్యక్షుడిగా, అధ్యక్షులుగా, జిల్లా , రాష్ట్ర కార్యవర్గాల్లో వివిధ హోదాల్లో బిజెపిలో ఆయన బాధ్యతలు నిర్వర్తించారని తెలిపారు. భారతీయ జనతా పార్టీ కేరళ, తమిళనాడు రాష్ట్రాల ఇన్చార్జిగా ను ఆయన పని చేశారని, ఎల్కే అద్వానీ చేపట్టిన రథయాత్రలోనూ బండి సంజయ్ కుమార్ భాగం పంచుకున్నారని , 35 రోజులపాటు దేశవ్యాప్తంగా జరిగిన ప్రచారంలో పాల్గొన్నారని తెలిపారు. 1994 బి 2003 మధ్యకాలంలో బండి సంజయ్ కుమార్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ గా పని చేశారన్నారు. 2005లో కరీంనగర్ 48వ డివిజన్ నుండి కార్పొరేటర్ గా బండి సంజయ్ విజయం సాధించారని, వరుసగా మూడుసార్లు ఆయన కార్పొరేటర్ గా గెలుపొందారన్నారు. 2019 లో కరీంనగర్ పార్లమెంటు సభ్యులుగా ఎన్నికయ్యారని తెలిపారు. అనంతరం బిజెపి రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన బండి సంజయ్ కుమార్ పార్టీని బలోపేతం చేయడానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆయన సారాధ్యంలో బిజెపి రాష్ట్రంలో పుంజుకుందన్నారు. ప్రజా సంగ్రామ యాత్ర పేరుతో తెలంగాణ వ్యాప్తంగా బండి సంజయ్ కుమార్ చేపట్టిన పాదయాత్రతో బిజెపి గ్రామ గ్రామానికి చేరిందని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రజా సంగ్రామ యాత్ర ద్వారా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలతో మమేకమై, వారి కష్ట సుఖాలు తెలుసుకుంటూ, అధికార పార్టీపై తీవ్రస్థాయిలో బండి సంజయ్ కుమార్ విరుచుకపడ్డారని తెలిపారు. బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో రాష్ట్రంలో జరిగిన దుబ్బాక, హుజురాబాద్ ఉప ఎన్నికలు జిహెచ్ఎంసి ఎన్నికలు చరిత్ర సృష్టించాయన్నారు. బండి సంజయ్ దిశా నిర్దేశంలో రాష్ట్రంలో బిజెపి గ్రాఫ్ పెరిగిందన్నారు. అనంతరం బండి సంజయ్ బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారని తెలిపారు. కరీంనగర్ చరిత్రలోనే భారీ మెజారిటీతో రెండోసారి బండి సంజయ్ పార్లమెంట్ సభ్యునిగా గెలుపొంది, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టారని తెలిపారు. ప్రస్తుతం దేశ, రాష్ట్ర బిజెపి కీలక నేతల్లో బండి సంజయ్ ఒకరని చెప్పారు. ప్రధానంగా కరీంనగర్ పార్లమెంటు సర్వతో ముఖాభివృద్ధి కోసం బండి సంజయ్ కుమార్ అహర్నిశలు కృషి చేస్తున్నారని, రెండు టర్ములలో పార్లమెంటు పరిధిలో దాదాపు 20,000 కోట్ల అభివృద్ధి పనులు చేయించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. లోగడ బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా అనేక కార్యక్రమాలు చేపట్టారని , ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సదుపాయాల కల్పన కోసం కృషి చేశారని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా 20 వేల సైకిల్లు విద్యార్థిని విద్యార్థులకు అందించడం గొప్ప విషయమన్నారు . హుజురాబాద్ బిజెపి నేత నల్ల సుమన్ ఆధ్వర్యంలో 200 మందికి భోజనాన్ని అందించారు.

**● బిజెపి ఎస్టి మోర్చా ఆధ్వర్యంలో బండి సంజయ్ జన్మదిన వేడుకలు**
కేంద్ర హోం శాఖ సహాయక మంత్రివర్యులు బండి సంజయ్ జన్మదిన వేడుకలను భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా నాయకులు గుగులోతు తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో ఘనంగా నిర్వహించారు. గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలతో మహిళల ఆటపాటలు చేపట్టి, కేక్ కటింగ్ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**● ఏడవ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ తోట సాగర్ ఆధ్వర్యంలో**
కరీంనగర్ పట్టణం 7 వ డివిజన్ బిజెపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ తోట సాగర్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి డివిజన్లోని పోలింగ్ బూత్ లలో మొక్కలను నాటారు. అలాగే
హౌసింగ్ బోర్డ్ లోని వీరబ్రహ్మేంద్ర వృద్ధుల అనాధాశ్రమంలో పండ్లు, బ్రెడ్ లు పంపిణీ చేసి, అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రముఖులు, పార్టీ నాయకులు , కార్యకర్తలు రంగనాయకుల శ్రీనివాస్, ఉస్కో మల్ల సంజీవ్, బాసబత్ర మహేష్, సాయి, సాయికిరణ్, సతీష్, విజయ్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

**● మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో**
బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరీంనగర్లోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్

-మిగతా 9 లో







8 పేజి తరువాయి)
ఎదురుగా గల ఈద్గా వద్ద కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎండి సమీపర్వేజ్ , బషీరోద్దీన్, తాజ్, బల్వీర్ సింగ్ , సాబీర్, సయ్యద్ చిస్తీ , సమీ ఉల్లా అహ్మద్ , సోనూ , ఫసి , ఆమీర్ , మహిళా మోర్చా నాయకురాలు ఫిర్దోస్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి నాయకురాలుతోట సునీత అనిల్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు బట్టల పంపిణీలి

కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినోత్సవ వేడుకలు కరీంనగర్ ఈస్ట్ జోన్ బిజెపి నాయకురాలు తోట సునీత అనిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయంలో బండి సంజయ్ కుమార్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి , మారుతి నగర్ మున్సిపల్ కార్మికులకు బట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిందం శ్రీలత, క్రాంతి, ప్రసాద్, వంశీ, అన్వేష్, సన్నీ, బంటి తదితరులు పాల్గొన్నారు.

### ముగ్ధంపూర్ జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్ల పంపిణీలి

కేంద్రమంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ రూరల్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు సైకిళ్లను బిజెపి నేత బండి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు మాడిశెట్టి సంతోష్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### 12వ డివిజన్‌లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమం

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని 12వ డివిజన్ శక్తి కేంద్రం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్టేట్ కౌన్సిల్ సభ్యులు నాంపల్లి శ్రీనివాస్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు, బండి సంపత్ కుమార్, మాజీ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ, బండారి గాయత్రీ దేవి, రాపర్తి ప్రసాద్, గుజ్జ శ్రీనివాస్, నాంపల్లి రేణుక, బొడ్ల శ్రవణ్ కుమార్, నాంపల్లి రమేష్, గుంజేటి శివకుమార్, పొన్నం మొండయ్య, ఎడబోయిన రామకృష్ణ రెడ్డి, భాస్కర్, సంతోష్, పైడా రవి, తిరుపతి, శ్రీను యాదవ్, మేడారం అనుదీప చారి, సాయి కృష్ణ, ప్రేమ లత, కొల్లూరీ హరిప్రసాద్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

### గీతా భవన్ చౌరస్తాలో బీజేపీ శ్రేణుల సేవా కార్యక్రమం

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గీతా భవన్ చౌరస్తా వద్ద బీజేపీ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్, మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ కార్పొరేటర్లు, బీజేపీ సీనియర్ నాయకులు, గణేష్ నగర్ నాయకులు, జంగలపెల్లి పెల్లి కుమార్, కొలీపాక శ్రీనివాస్, తణుకు సాయి కృష్ణ, దేవిశెట్టి నవీన్, అభిమానులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని బండి సంజయ్ జన్మదినాన్ని ఘనంగా జరిపారు. 63వ డివిజన్ సుష్మ స్వరాజ చౌరస్తాలో బీజేపీ సేవా కార్యక్రమంలి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని 63వ డివిజన్ సుష్మ స్వరాజ చౌరస్తా వద్ద బీజేపీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం దాదాపు 400 మందికి అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భాష సత్యనారాయణ, కోమల ఆంజనేయులు, కొప్పుల ఆనంద్, రెడ్డిడ్డి శ్రీనివాస్ (బాలు), జాడి బాల్రెడ్డి, పబ్బల ఆంజనేయులు, దయ్యాల కరుణాకర్ తదితర నాయకులు పాల్గొన్నారు. అలాగే కర్రే రాజమల్లు, దయ్యాల అశోక్, పబ్బల శ్వేత, దయ్యాల వరలక్ష్మి, కర్రే భాగ్యలక్ష్మి, పబ్బల రేణుక, బండారి శ్రీనివాస్, పరకాల ఆంజనేయులు సహా పలువురు బీజేపీ కార్యకర్తలు పాల్గొని జన్మదినాన్ని సేవా కార్యక్రమాల ద్వారా ఘనంగా జరిపారు.

### చింతకుంట పాఠశాలలో 58 మందికి ఉచిత సైకిళ్లు

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని పదవ తరగతి విద్యార్థులకు 20,000 సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సుమారు ?12 కోట్ల విలువైన ఈ సైకిళ్లను అన్ని పాఠశాలలకు పంపిణీ చేశారు. చింతకుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 58 మంది విద్యార్థులకు ఉచిత సైకిళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల విద్యాధికారి తుమ్మ ఆనందం, ఇంఛార్జి ప్రధానోపాధ్యాయురాలు కె. కవిత, భాజపా నాయకులు జిట్టవేని రేణు పాల్గొన్నారు.

### 7వ హౌసింగ్ బోర్డ్ కాలనీలో మొక్కల నాటింపు, అన్నదానం

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని 7వ హౌసింగ్ బోర్డ్ కాలనీలో బీజేపీ ఆఫీస్ వద్ద పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తోట సాగర్ ఆధ్వర్యంలో బూత్ స్థాయిలో మొక్కలు నాటడం, కేక్ కటింగ్, వీరబ్రహ్మేంద్ర వృద్ధుల అనాధాశ్రమంలో ఫ్రూట్స్, బ్రెడ్, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగనాయకుల శ్రీనివాస్, ఉస్కో మల్ల సంజీవ్, బాసబత్ర మహేష్, శ్రీరామ్, సాయి, సాయికిరణ్, సతీష్, విజయ్, అజయ్, రవీందర్, భరత్, గణేష్, భాను తదితర కాలనీ పెద్దలు, పార్టీ కార్యకర్తలు పాల్గొని నాయకుడి జన్మదినాన్ని సేవా కార్యక్రమాల ద్వారా ఘనంగా జరిపారు.

### తంగళ్ళపల్లిలో రక్తదానంతో బండి సంజయ్ జన్మదినం

పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని తంగళ్ళపల్లి మండలంలో బీజేపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు నేతృత్వంలో జరిగిన ఈ శిబిరానికి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళా మోర్చా అధ్యక్షురాలు కోడం భవిత, పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్, బీజేపీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

### మానకొండూర్‌లో బండి సంజయ్ జన్మదిన వేడుకలు
#### -కేక్ కట్, పండ్లు పంపిణీతో సేవా కార్యక్రమాలు

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ 54వ జన్మదినాన్ని పురస్కరించుకుని మానకొండూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు కంది రాజీ రెడ్డి ఆధ్వర్యంలో పల్లెమీది చౌరస్తాలో కేక్ కట్, స్వీట్లు, పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, రంగు భాస్కరాచారి ముఖ్య అతిథులుగా హాజరై, బండి సంజయ్ ఆయురారోగ్యాలతో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. మోడీ కానుకగా పదవ తరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రశంసించారు. ఈ సందర్భంగా రాపాక ప్రవీణ్, అప్పాని తిరుపతి, రావుల శంకరాచారి, అంబటి తిరుపతి రాజు, దూలం కిరణ్ గౌడ్, సోన్నాకుల శ్రీనివాస్, కత్తి ప్రభాకర్ గౌడ్, శీలం కుమార్ యాదవ్, పోచంపల్లి శ్రీనివాస్, ఎదులాపురం అశ్విన్ తేజ, నందగిరి బలరాం, రావుల తిరుపతి, మీస రమణయ్య, మార్కొండ రమేష్ పటేల్, భాషబోయిన ప్రదీప్ యాదవ్, అడప రవి, ఆరెల్లి శ్రీహరి, కోంద్ర సురేష్ కుమార్, పూసాల సాయికుమార్, మడ్డి రాకేష్, తంగళ్ళపల్లి సంపత్, పిన్నింటి రాజేందర్ రెడ్డి, కోల శ్రీనివాస్, రాజగోపాల్ రెడ్డి, వినోద్, మల్లం అనిల్ కుమార్, చామంతులు నరేందర్, తుడిచర్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

### టవర్ సర్కిల్‌లో అన్నదానం, గణేష్ నగర్ పాఠశాలలో బుక్స్ పంపిణీ

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని కరీంనగర్ టవర్ సర్కిల్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే 50వ డివిజన్ గణేష్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బుక్స్, స్టేషనరీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంగిడి కృష్ణారెడ్డి, కన్న కృష్ణ, వాసుదేవ రెడ్డి, జంగాలపల్లి కుమార్, దేవిశెట్టి నవీన్, తణుకు సాయి కృష్ణ, కొలిపాక శ్రీనివాస్, కూర మైపాల్ రెడ్డి, అడిచర్ల రాజు, బొడ్ల శ్రీరాములు, సోమ మహేష్, రవీందర్, యజ్ఞ, సురేష్, సతీష్, సెంట్రల్ డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా బిలియనీర్లు .. మనోళ్లే

న్యూఢిల్లీ జూలై 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)
అమెరికాలో నివసిస్తున్న విదేశీ బిలియనీర్లలో చైనా, ఇజ్రాయెల్ కంటే ఎక్కువ మంది ఇండియా నుంచే ఉన్నారు. ఫోర్బ్స్ డేటా ప్రకారం, ప్రస్తుతం 125 మంది విదేశీ సంతతి అమెరికన్ పౌరులు అక్కడి బిలియనీర్ల జాబితాలో ఉన్నారు. 2022లో ఈ సంఖ్య 92గా ఉంది. ఈ వలసదారులు 43 దేశాల నుంచి వచ్చారు. అమెరికాలో ఉన్న మొత్తం 900 మంది బిలియనీర్లలో వీరి వాటా 14శాతంగా ఉంది. ఈ అమెరికన్ వలస బిలియనీర్ల మొత్తం సంపద 1.3 ట్రిలియన్ డాలర్లుగా ఉండగా, అమెరికా మొత్తం బిలియనీర్ల సంపదైన 7.2 ట్రిలియన్ డాలర్లలో ఇది 18శాతం వాటాకు సమానం. ఈ వలస బిలియనీర్లలో 2022లో భారత్ నుంచి 7 మంది ఉన్నారు. ఇజ్రాయెల్, కెనడా, చైనా (7 మంది చొప్పున) తో సమానంగా ఇండియా నిలిచింది. కానీ 2025లో న్యూ ఢిల్లీ 12 మందితో మొదటి స్థానంలో ఉంది. ఇజ్రాయెల్ (11), తైవాన్ (11) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. చైనా నుంచి 2022లో 7 మంది, 2025లో 8 మంది బిలియనీర్లు ఉన్నారు. ఫోర్బ్స్ జాబితాలో జే చౌదరి (జెడ్‌స్కేలర్ సీఈఓ, 17.9 బిలియన్ డాలర్ల సంపద), సుందర్



పిచాయ్ (గూగుల్ సీఈఓ, 1.1 బిలియన్ డాలర్లు), సత్యనాదెళ్ల (మైక్రోసాఫ్ట్, 1.1 బిలియన్ డాలర్లు) వినోద్ ఖోస్లా (ఖోస్లా వెంచర్స్, 9.2 బిలియన్ డాలర్లు) వంటి భారతీయ- అమెరికన్లు ప్రముఖ వలస బిలియనీర్లుగా ఉన్నారు. అమెరికాలో అత్యంత ధనవంతుడైన వలసదారుడిగా ఎలాన్ మస్క్ కొనసాగుతున్నారు. టెస్లా, స్పేస్‌ఎక్స్ వంటి బడా కంపెనీలకు బాస్ అయిన ఆయన, ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా నిలిచారు. మస్క్ సంపద సుమారు 393 బిలియన్ డాలర్లు ఉంది. మస్క్ దక్షిణాఫ్రికాలో జన్మించి, కెనడా ద్వారా అమెరికాకు కాలేజీ విద్యార్థిగా వచ్చారు. ఈ లిస్ట్‌లో రెండో అత్యంత ధనవంతుడిగా సెర్గీ బ్రిన్ (గూగుల్ ఫౌండర్) ఉన్నారు. ఆయన సంపద 139.7 బిలియన్ డాలర్లకు చేరుకుంది. కేవలం అమెరికానే కాదు, ప్రపంచంలోని టాప్ 10 ధనవంతుల్లో ముగ్గురు వలసదారులే ఉన్నారు. ఈ వలస బిలియనీర్లలో చాలా మంది టెక్ రంగంలో (53 మంది), ఫైనాన్స్ రంగంలో (28 మంది) సంపద సృష్టించారు. ఇజ్రాయెల్ నుంచి వచ్చిన వెంచర్ క్యాపిటలిస్ట్ ఒరెన్ జీవ్ తన విభిన్న ఆలోచనా విధానంతో విజయం సాధించారు.

# బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లపై జైరాం రమేష్ సెటైర్లు



న్యూఢిల్లీ జూలై 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)
ప్రధాని మోడీ, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ లపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ మరోసారి సెటైర్లు వేశారు. ఈ ఏడాది సెప్టెంబర్ 17తో మోహన్ భగవత్, మోడీల వయస్సు 75ఏళ్లు నిండుతాయని, దీంతో ఇరువురు ఆయా బాధ్యతల నుంచి తప్పుకోవాలని, కొత్త నాయకత్వానికి అవకాశమివ్వాలని శుక్రవారం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. "పేద అవార్డు గెలుచుకున్న ప్రధానమంత్రి.. గొప్ప స్వదేశానికి తిరిగి వస్తున్నారు సెప్టెంబర్ 17, 2025న మోడీకి 75 ఏళ్లు నిండుతాయని ఆర్ఎస్ఎస్ చీఫ్ తిరిగి వచ్చినప్పుడు గుర్తు చేశారు" అని రమేష్ అన్నారు. కానీ ప్రధానమంత్రి కూడా తనకు సెప్టెంబర్ 11, 2025న 75 ఏళ్లు నిండుతాయని ఆర్ఎస్ఎస్ చీఫ్‌తో చెప్పగలరు, ఒక బాణం, రెండు లక్ష్యాలు అని ఆయన ఎద్దేవా చేశారు. నాగ్‌పూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ 75 ఏళ్లు నిండడం అంటే ఆగి ఇతరులకు దారి ఇవ్వాలి అని వ్యాఖ్యానించినట్లు వార్తలను ఊటకాయిస్తు ఈ పోస్టు పెట్టారు.

## బిజినెస్

# మళ్లీ పెరిగిన బంగారం ధరలు.. తులం ఎంతంటే..?

**జూలై 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

బంగారం ధరలు భగభగమంటున్నాయి. రోజు రోజుకు పెరుగుతూ పేద, మధ్య తరగతి కుటుంబాలకు షాకిస్తున్నాయి. ఓ రోజు తగ్గి.. మూడు రోజులు పెరుగుతున్నాయి. ఈ ధరలు ఇవాళ కూడా స్వల్పంగా పెరిగాయి. శుక్రవారం 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర 98వేల500 రూపాయిల దగ్గర ట్రేడ్ అవుతుంది. అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 90వేల200 రూపాయిల వద్ద కొనసాగుతోంది. ఇక వెండి కూడా స్వల్పంగా తగ్గుముఖం పట్టింది. ప్రస్తుతం కిలో వెండి ధర రూ.1 లక్షా10వేలుగా ఉంది. ఇవాళ్టి ధరలను ఒక్కసారి పరిశీలిస్తే.. తెలుగు రాష్ట్రాల్లోని హైదరాబాద్, కరీంనగర్, వరంగల్, విజయవాడ, నెల్లూరు, తిరుపతి, కాకినాడల్లో 24 క్యారెట్ల తులం బంగారం రూ. 98,400గా ఉండగా, 22 క్యారెట్ల



గోల్డ్ ధర 90వేల200 రూపాయిలుగా ఉంది. కిలో వెండి ధర 1లక్షా 20 వేల రూపాయిలుగా ఉంది.దేశవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో బంగారం ధరలను పరిశీలిస్తే.. ఢిల్లీలో 24 క్యారెట్ల ధర రూ.98,320 ఉండగా, 22 క్యారెట్ల ధర రూ.90,140గా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల ధర రూ.98,170, 22 క్యారెట్ల ధర రూ.89,990గా ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.98,170, 22 క్యారెట్ల ధర రూ.89,990 గా ఉంది. బంగారం అంతర్జాతీయంగా డాలర్లలో ట్రేడవుతుంది. అందువల్ల డాలర్ విలువ పెరిగితే, ఇతర కరెన్సీతో పోలిస్తే బంగారం ధరలు మరింత ఖరీదవుతాయి. ఇటీవల బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. ఒక రోజు తగ్గితే మరుసటి రోజు స్వల్పంగా పెరుగుతున్న పరిస్థితి ఉంది. ప్రస్తుతం బంగారం ధరలు మళ్లీ పెరుగుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. భారత మార్కెట్‌లో బంగారం ధరలు రాబోయే రోజుల్లో 99 వేల నుంచి లక్ష రూపాయల మధ్య స్థిరపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. మరికొంత మంది నిపుణులు 95 నుంచి ఒక లక్ష రూపాయల మధ్య బంగారం ధరలు స్థిరపడవచ్చని చెబుతున్నారు.

# క్షీణించిన నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు




**న్యూఢిల్లీ, జూలై 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ఈ ఆర్థిక సంవత్సరం (2025-26)లో ఈ నెల 10దాకా దేశంలో నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు దాదాపు రూ.5.63 లక్షల కోట్లుగానే ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరం (2024-25) ఇదే వ్యవధితో పోల్చితే 1.34 శాతం క్షీణించాయి. నాడు రూ.5.70 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇందుకు కారణం అధిక రిఫండ్సేనని శుక్రవారం విడుదలైన ప్రభుత్వ గణాంకాలు చెప్తున్నాయి. కాగా, ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి జూలై 10 వరకు నికర కార్పొరేట్ పన్ను వసూళ్లు సుమారు రూ.2 లక్షల కోట్లుగా ఉన్నాయి.వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలు, సంస్థల ద్వారా జరిగిన నాన్-కార్పొరేట్ ట్యాక్స్ కలెక్షన్స్ రూ.3.45 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. ఇక సెక్యూరిటీస్ లావాదేవీ పన్ను వసూళ్లు రూ.17,874 కోట్లుగా ఉన్నట్టు తేలింది. నికర రిఫండ్స్ 38 శాతం పెరిగి రూ.1.02 లక్షల కోట్లుగా నిలిచాయి. దీంతో స్థూల ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూ.6.65 లక్షల కోట్లుగా ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.25.20 లక్షల కోట్ల ప్రత్యక్ష పన్ను వసూళ్లు నమోదు కావచ్చని కేంద్ర ప్రభుత్వం అంచనా వేస్తున్నది.

# 83 వేల దిగువకు సెన్సెక్స్

**జూలై 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజు నష్టపోయాయి. ఐటీ, వాహన, ఎనర్జీ రంగ షేర్లలో అమ్మకాలు పోటెత్తడంతో ఇరు సూచీలు ఒక్క శాతం వరకు పతనం చెందాయి. ప్రారంభంలో లాభపడిన సూచీలకు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలు సూచీలను నష్టాలవైపు నడిపించాయి. ఇంట్రాడేలో 700 పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 689.81 పాయింట్లు కోల్పోయి 83 వేల పాయింట్ల దిగువకు 82,500 వద్దకు జారుకున్నది. మొత్తం సూచీల్లో 2,450 షేర్లు నష్టపోగా, 1,557 షేర్లు లాభాల్లో ముగిశాయి. మరో సూచీ నిఫ్టీ 205.40 పాయింట్లు కోల్పోయి 25,149.85 వద్ద ముగిసింది. మొత్తంమీద ఈవారంలో సెన్సెక్స్ 932.42 పాయిం ట్లు(1.11



శాతం), నిఫ్టీ 311.15 పాయింట్లు (1.22 శాతం) నష్టపోయింది.దేశీయ ఐటీ దిగ్గజం టీసీఎస్ నిరుత్సాహక ఆర్థిక ఫలితాలు ప్రకటించడం మదుపరుల్లో ఆందోళనను పెంచింది. ఫలితంగా అమ్మకాల బటన్ నొక్కడంతో ఐటీ, టెలికాం, వాహన, రియల్టీ, ఆయిల్ అండ్ గ్యాస్ రంగ షేర్లు కుదేలయ్యాయని మెహతా ఈక్విటీస్ లిమిటెడ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత్ తాప్సీ తెలిపారు. సూచీల్లో టీసీఎస్ షేరు 3.46 శాతం నష్టపోయి టాప్ లూజర్‌గా నిలిచింది. దీంతోపాటు మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, టాటా మోటర్స్, టైటాన్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, బజాజ్ ఫైనాన్స్, రిలయన్స్, ట్రెంట్, ఇన్ఫోసిస్, హెచ్‌డీఎఫ్‌సీ షేర్లు నష్టపోయాయి. కానీ, హెచ్‌యూఎల్ షేరు 4.61 శాతం ఎగబాకి టాప్ గెయినర్‌గా నిలిచింది.

## స్పోర్ట్స్

# టీమిండియాపై పదకొండో సెంచరీ.. దిగ్గజాల సరసన చేరిన రూట్..!

**జూలై 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

సుదీర్ఘ ఫార్మాట్‌లో పరుగుల వీరుడిగా పేరొందని జో రూట్ మరో శతకంతో రెచ్చిపోయాడు. లార్డ్స్ మైదానంలో భారత్‌పై సూపర్ సెంచరీతో జట్టును ఆదుకున్న రూట్ కెరియర్లో 37వ సారి మూడంకెల స్కోర్ అందుకున్నాడు. తనకు అచ్చొచ్చిన వేదికపై మరెవరికీ సాధ్యం కాని రికార్డును పట్టేశాడు రూట్. ఇక టీమిండియాపై అత్యధిక పర్యాయాలు వంద కొట్టిన రెండో ఆటగాడిగా చరిత్ర సృష్టించాడీ ఇంగ్లండ్ మాజీ సారథి.లార్డ్స్‌లో కీలక ఇన్నింగ్స్‌తో శతకం బాది జట్టును పటిష్ట స్థితిలో నిలిపిన రూట్ ఒకే మైదానంలో అత్యధిక సెంచరీల వీరుల క్లబ్‌లో చేరాడు. అతడికి ఈ మైదానంలో ఇది ఎనిమిదో సెంచరీ కాగా.. శ్రీలంక వెటరన్ మహేల జయవర్ధనే కొలంబో మైదానంలో ఏకంగా 11 సెంచరీలతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.ఈ జాబితాలో లెజెండ్ డాన్ బ్రాడ్‌మన్ మెల్‌బోర్న్ గ్రౌండ్‌లో 9 సార్లు శతకం బాదాడు. దక్షిణాఫ్రికా మాజీ ఆల్‌రౌండర్ జాక్వెస్ కలిస్ కేప్ టౌన్‌లో రికార్డు స్థాయిలో 9 పర్యాయాలు



మూడంకెల స్కోర్ అందుకున్నాడు. కుమార సంగక్కర (శ్రీలంక) తమ దేశంలోని కొలంబో స్టేడియంలో 8 సెంచరీలతో రికార్డు నెలకొల్పాడు. ఇండియా అంటే చాలు పూనకం వచ్చినట్టు ఆడే రూట్ 11 సెంచరీలతో ఆస్ట్రేలియా వెటరన్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ సరసన చేరాడు. వెస్టిండీస్ దిగ్గజం వివ్ రిచర్డ్స్, గ్యార్‌ఫీల్డ్ సోబర్స్ తలా 8 శతకాలు బాదారు.

# మిండియాలోకి వైభవ్ నోఎంట్రీ.. వైల్డ్ కార్డు ఇచ్చినా వేస్ట్..

**జూలై 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

భారత క్రికెట్‌లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ.. ఇంగ్లాండ్‌తో జరిగిన యూత్ వన్డే క్రికెట్‌లో పేలుడు బ్యాటింగ్‌తో విధ్వంసం సృష్టించాడు. ఆతిథ్య ఇంగ్లాండ్ అండర్-19తో జరిగిన ఈ సిరీస్‌లో వైభవ్ 5 మ్యాచ్‌ల్లో 355 పరుగులు చేశాడు. ఇందులో 29 సిక్సర్లు, 30 ఫోర్లు ఉన్నాయి. ఇంతటి పేలుడు బ్యాటింగ్ చేసినప్పటికీ, వైభవ్ సూర్యవంశీకి ప్రస్తుతం టీమిండియాలో చోటు దక్కడం కష్టమే.వైభవ్ సూర్యవంశీ.. భారత సీనియర్ జట్టుకు ఎంపిక కావడానికి మరో ఏడాది వేచి చూడాల్సి ఉంటుంది. దీనికి ప్రధాన కారణం ఐసీసీ కొత్త నియమం. వైభవ్ సూర్యవంశీకి ఇప్పుడు 14 సంవత్సరాలు. ఐసీసీ నిబంధనల ప్రకారం, జాతీయ జట్టుకు ఆడే ఆటగాడికి కనీసం 15 సంవత్సరాలు నిండాలి.020లో, ఐసీసీ



అంతర్జాతీయ క్రికెట్ కోసం కనీస వయస్సు నియమాన్ని రూపొందించింది. దీని ప్రకారమే జాతీయ ఆటగాళ్ళను ఎంపిక చేస్తారు. వైభవ్ సూర్యవంశీ ప్రస్తుత వయస్సు 14 సంవత్సరాలు. అంటే వచ్చే ఏడాది మార్చి 27 నాటికి అతనికి 15 సంవత్సరాలు నిండుతాయి. అప్పుడే అతను జాతీయ జట్టుకు అర్హత సాధిస్తాడు.గతంలో అంతర్జాతీయ క్రికెట్ ఆడటానికి కనీస వయోపరిమితి ఉండేది కాదు. దీని కారణంగా, పాకిస్తాన్‌కు చెందిన హసన్ రాజా కేవలం 14 సంవత్సరాల 227 రోజుల వయసులో అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. ప్రస్తుత పరిస్థితిలో, వైభవ్ సూర్యవంశీ ఈ ప్రపంచ రికార్డును బద్దలు కొట్టడం కష్టం.అందువల్ల, వైభవ్ సూర్యవంశీ వచ్చే ఏడాది జరగనున్న T20 ప్రపంచ కప్‌కు అర్హత పొందలేడు. అయితే, BCCI అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌కు ప్రత్యేక అభ్యర్థన చేస్తే, ఆ యువ ఆటగాడికి ICC పరీక్ష పెడుతుంది. ఆ పరీక్షలో ఉత్తీర్ణుడైతేనే, ICC అనుమతి ఇస్తుంది.కానీ ప్రస్తుతం భారత టీ20 జట్టులో చోటు కోసం భారీ సంఖ్యలో ఆటగాళ్లు ఎదురుచూస్తున్నారు. అందువల్ల, బీసీసీఐ అలాంటి అభ్యర్థన చేసే అవకాశం లేదు. దీని కారణంగా, వైభవ్ సూర్యవంశీ భారతదేశం తరపున అంతర్జాతీయంగా అరంగేట్రం చేయడానికి కనీసం ఒక సంవత్సరం వేచి

# నాకో సమస్య ఉంది.. బయటపడే మార్గాలను అన్వేషిస్తున్నా..!



**జూలై 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

భారత జావెలిన్ స్టార్ నీరజ్ చోప్రా ఈ సీజన్‌లో సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. పారిస్ డైమండ్ లీగ్‌లో ఛాంపియన్‌గా నిలిచిన చోప్రా.. స్వదేశంలో తన పేరుతో నిర్వహించిన ఎన్‌సీ క్లాసిక్ తొలి సీజన్‌లో విజేతగా అవతరించాడు. ప్రస్తుతం యూరప్‌లో శిక్షణకు సిద్ధమవుతున్న వరల్డ్ బెస్ట్ జావెలిన్ త్రోయర్ తన వ్యక్తిగత జీవితం గురించి ఒక ఆసక్తికర విషయాన్ని పంచుకున్నాడు. తన ఆటలో ఓ సమస్య ఉందని.. అదేంటో ఈమధ్యే తెలుసుకున్నానని చెప్పాడు చోప్రా.'నా గేమ్ పరంగా ఒక సమస్య ఉంది. ఈ ప్రాబ్లమ్ ఏంటనేది ఈమధ్యే తెలుసుకున్నా. అదేంటంటే.. ఈటెన్ బలంగా విసిరేసిన తర్వాత నేను తరచూ ఎడమ పక్కకు పడిపోతున్నా. అయితే.. శిక్షణ సమయంలో నేను అలా పడిపోవడం లేదు. కానీ, పోటీలోకి దిగాక మాత్రం బడిసెను శక్తికొద్ది దూరం విసిరిన తర్వాత నాకు తెలియకుండానే ఎడమ వైపు కూలబడుతున్నా. దీనికి కారణం నేను ఎక్కువ శక్తిని ఉపయోగించడమే కారణమని కోచ్ చెప్పాడు. అందుకే ఈ సమస్య మళ్లీ తలెత్తకుండా చూసుకోవడంపై దృష్టి సారించాను' అని చోప్రా వెల్లడించాడు.ఈమధ్యే దోహా డైమండ్ లీగ్‌లో తొలిసారి 90 మీటర్ల మార్క్ అందుకున్న చోప్రా అసాధ్యమన్నది లేదని చాటాడు. ఇదే అంశంపై స్పందించిన బడిసె వీరుడు ఏం అన్నాడంటే.. 'నా కెరీర్లో మొదటిసారి 90 మీటర్ల దూరం విసిరాను. అందుకు చాలా సంతోషంగా ఉంది. కానీ, ప్రతిసారి తొంభై మీటర్ల మార్క్ అందుకోవడంపై ఫోకస్ పెడుతున్నా. అయితే నేను నిలకడగా 88-89 మీటర్ల దూరం చేరుకుంటున్నా. నా ప్రదర్శన పట్ల కోచ్ సంతృప్తిగా ఉన్నానని చెప్పాడు. నేను మరింత నిలకడగా రాణించాలని అనుకుంటున్నా. నా తదుపరి లక్ష్యం వరల్డ్ ఛాంపియన్‌షిప్స్ . అక్కడ కచ్చితగా పతకం గెలవాలి. సో.. ఆ టోర్నీ సన్నద్ధతకు ఏ ఈవెంట్ పనికొస్తుందో కోచ్‌తో మాట్లాడాక తేల్చుకుంటాను' అని చోప్రా వివరించాడు. టోక్యో వేదికగా సెప్టెంబర్‌లో వరల్డ్ ఛాంపియన్‌షిప్స్ ప్రారంభం కానుంది. 13 నుంచి 21 తేదీ వరకూ జరుగబోయే ఈ మెగా టోర్నీ కోసం నీరజ్ చెక్ రిపబ్లిక్‌లో 57 రోజులు శిక్షణ తీసుకోనున్నాడు.